
వాయిస్ టుడే
పేజీలు 12
జనగాత్రం - మననేత్రం
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
సంక్రాంతి శుభాకాంక్షలు
మంగళవారం, 14 జనవరి, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

# త్రివేణి సంగమం భక్తజన సంద్రం

**భక్తులకు ప్రధాని మోదీ, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ శుభాకాంక్షలు**

**ఏర్పాట్లపై విదేశీ భక్తుల కితాబు.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.2 లక్షల కోట్ల ఆదాయం!**

**ప్రయాగ్‌రాజ్, జనవరి 13:** ప్రపంచం లోనే అతిపెద్ద ఆధ్యాత్మిక పండగ ప్రయాగ్‌రాజ్‌లో సోమవారం ప్రారంభమైంది. గంగా, యమున, సరస్వతి సంగమించే పవిత్ర త్రివేణి సంగమంలో ఉదయం 5.15గంటలకు తొలుత పీఠాధిపతులు, నాగ సాధువుల షాహీ(రాజ) స్నాన వేడుకతో మహా కుంభమేళాకు అంకురార్పణ జరిగింది. పుష్య పౌర్ణమి సందర్భం గా సోమవారం ఘనంగా ప్రారంభ మైన మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తారు. దీంతో తీర్థరాజ్‌గా పేరొం దిన ప్రయాగ్ రాజ్ జన సంద్రాన్ని తల పిస్తోంది. పుష్య పౌర్ణమికి ఉన్న విశిష్ఠత దృష్ట్యా తొలి రోజు భక్తులు పెద్ద ఎత్తన పెద్ద అమృత స్నానాలు ఆచరించారు. మొ దటి రోజు సుమారు 1.65కోట్ల మంది భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు చేశారు. భక్తుల పూజాది కార్యక్రమాలతో తీర్థరాజ్ ఆధ్యాత్మిక శోభను సంతరించు కుంది. మహాకుంభ మేళా సందర్భంగా ప్రధాని ఎక్స్‌వే దికగా శుభాకాంక్షలు తెలిపారు. 'భారతీయ విలువలు, సంస్కృతిని గౌరవించే కోట్లాది మందికి ఇది చాలా ప్రత్యేకమైన రోజు. ప్రయాగ్‌రాజ్‌లోమహా కుంభ మేళా ప్రారంభమైంది. విశ్వాసం, భక్తి, సంప్రదాయాల సంగమంతో ఎం తో మందిని ఒకచోట చేర్చింది. మన దేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ఈ వేడుక ప్రతిబింబిస్తుంది. పవిత్ర స్నా నాలు ఆచరించి, భగవంతుడి ఆశీస్సులు తీసుకునేందుకు లెక్కలేనంతమంది రావడం ఎంతో సంతోషంగా ఉంది' అంటూ ట్వీట్ చేశారు.

# ప్రపంచ వేదిక పై ఫ్యూచర్‌సిటీ



## పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం

**తొలి ఏడాదే భారీగా పెట్టుబడులు రాక.. స్పష్టంచేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**సీఎం దావోస్ టూర్ నేపథ్యంలో మంత్రి శ్రీధర్‌బాబుతో సమాలోచనలు**

**16 నుంచి 19 వరకు సింగపూర్.. 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటన**

**హైదరాబాద్, జనవరి 13:** ఫ్యూచర్ సిటీగా వెలుగొందు తున్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ఉన్న సానుకూలతలను దావోస్‌లో ప్రపంచ వేదికపై పరిచయం చేద్దామని, ఇందుకోసం అధికారులు సన్నద్ధం కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి పరిశ్రమల శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. జనవరి 20 నుంచి దావోస్ పర్యటన నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడుల సమీకరణ, వాటి పురోగతిపై అధికారులతో సమాలోచనలు చేశారు. గతేడాది ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న ఏయే కంపెనీలు రాష్ట్రంలో కార్యకలాపాలను ప్రారంభిం-చాయి? అవి ఏయే దశలో ఉన్నాయో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానం అందరినీ ఆకర్షిస్తుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు. తొలి ఏడాదిలోనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివద్ధి పనులన్నీ తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టినట్టు చెప్పారు. దేశంలో పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ ఇప్పటికే అందరి దృష్టిని ఆకర్షిస్తున్నట్టు సీఎం వివరించారు. దేశ విదేశాల్లో పేరొందిన కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో అనుకూలమైన వాతావరణముందని అభిప్రాయ పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రా ష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయని సీఎం పేర్కొన్నారు. వచ్చిన పెట్టుబడులపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గతేడాది దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో చేసుకున్న ఒప్పం దాల గురించి అధికారులు సీఎంకు వివరించారు. గతేడాది రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని, 14 ప్రముఖ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చినట్టు చెప్పారు. దాదాపు 18 ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదిరాయని, వీటిలో దాదాపు 17 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని చెప్పారు. ఇందులో పది ప్రాజెక్టులు వివిధ దశల్లో వేగం పుంజుకున్నాయని, ఏడు ప్రాజెక్టుల అమలు ప్రారంభ దశలో ఉన్నట్టు చెప్పా రు. ఈ సందర్భంగా కంపెనీల వారీగా పురోగతిని మంత్రి శ్రీధర్‌బాబుతో సీఎం చర్చించారు.

### 16 నుంచి సీఎం విదేశీ టూర్

ఈ నెల 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు సీఎం దావోస్‌లో పర్యటించనున్నారు. సీఎంతోపాటు మంత్రి శ్రీధర్‌బాబు, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఈ పర్యటనలో ఉం టారు. సింగ పూర్‌లో - మిగతా 2వ పేజీలో



# కిషన్‌రెడ్డి ఇంట్లో సంక్రాంతి సంబురాలు

**న్యూఢిల్లీలో జరిగిన వేడుకకు హాజరైన ప్రధాని మోదీ**

**స్వాగతం పలికిన కిషన్‌రెడ్డి, చిరంజీవి, పెమ్మసాని**

**భారీగా తరలివచ్చిన తెలుగు ప్రముఖులు**

**హైదరాబాద్, జనవరి 13:** దేశ రాజధాని ఢిల్లీలోనూ సంక్రాంతి సంబురాలు వైభవంగా సాగుతున్నాయి. సోమవారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి నివాసంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఢిల్లీలోని ఆయన నివాసంలో సంక్రాంతి - మిగతా 2వ పేజీలో

# ఇందూరులోనే బోర్డు

**నెరవేరిన నిజామాబాద్ రైతుల పసుపు బోర్డు కల**

**ఫలించిన ఎంపీ ధర్మపురి అర్వింద్ కృషి**

**నేడు వర్చువల్‌గా ప్రారంభించనున్న కేంద్ర మంత్రి పీయూష్‌గోయల్**






# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు...

**హైదరాబాద్:** బీఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని సోమవారం పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్ లో ఓ న్యూస్ ఛానల్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని తిరిగి వస్తుండగా కరీంనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు తీసుకెళ్లనున్నారు. కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ లోని జిల్లా సమీక్ష సమావేశంలో - మిగతా 2వ పేజీలో

# 4 పథకాలకు 45 వేల కోట్లు

**ఈనెల 26 నుంచి నాలుగు పథకాలు అమలు చేస్తాం**


**లబ్ధి చేకూరుస్తాం.. మాట ప్రకారం రైతు రుణమాఫీ**

**లబ్ధిదారుల వివరాలతో ఫ్లెక్సీలు: డిప్యూటీ సీఎం భట్టి**

**ఖమ్మంలో మంత్రులు పొంగులేటి, తుమ్మల, కోమటిరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సమీక్ష**



**ఖమ్మం,జనవరి 13:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమ లు చేయనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ పథకాల కోసం రూ.45 వేల కోట్లకుపైగా ఖర్చుచేయనున్నదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క తెలిపారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల లబ్ధి చేకూర్చేందుకు పారదర్శకత పాటిస్తున్నామని స్పష్టంచేశారు. నాలుగు కార్యక్రమాల అమలుపై సోమవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఇంచా ర్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఖమ్మం, భద్రాద్రి కలెక్టర్లు ముజమ్మిల్‌ఖాన్, జితేశ్ వీ పాటిల్ లతో కలిసి డిప్యూటీ సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం, మెస్ ఛార్జీలు 40 శాతం పెంపు, కాస్మోటిక్ చార్జీల పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి అనేక చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని ఉద్ఘాటించారు. సన్నరకం ధాన్యం క్వింటాల్‌కు రూ.500 - మిగతా 2వ పేజీలో

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు...

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగిన విషయం తెలిసిందే. సమీక్ష సమావేశంలో జగిత్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడేందుకు సిద్ధమవ్వగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆయనకు మైక్ ఇవ్వొద్దని అడ్డుకున్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ తనకు మైక్ ఎందుకు ఇవ్వొద్దని ప్రశ్నించారు. నీది ఏ పార్టీ అని పాడి కౌశిక్‌రెడ్డి సంజయ్ పై దుర్భాషలాడి ఒకరినొకరు తోసుకున్నారు. దీంతో పోలీసులు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని జిల్లా సమీక్ష సమావేశం నుంచి బయటకు పంపించారు. ఎమ్మెల్యే సంజయ్ కి ధైర్యం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, కాంగ్రెస్ నుంచి పోటీ చేసి మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు. ఈ తోపులాట మంత్రులు ఉత్తమ్ కుమార్, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు సమక్షంలోనే వాగ్వాదం జరగడంతో హాట్ టాపిక్ గా మారింది. కౌశిక్‌రెడ్డి తీరుపై మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రపంచ వేదికపై ఫ్యూచర్ సిటీ

(మొదటి పేజీ తరువాయి)

స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందాలతోపాటు ఇతర పెట్టుబడుల కోసం సంప్రదింపులు జరుపుతారు. అనంతరం దావోస్‌లో సదస్సులో పాల్గొంటారు. ఈ ఆరు రోజుల పర్యటన షెడ్యూల్‌తోపాటు అక్కడ జరిగే సదస్సులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశాల ప్రణాళికను అధికారులు సీఎంకు వివరించారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, ఇతర ఉన్నతా ధికారులు పాల్గొన్నారు.

# కిషన్‌రెడ్డి ఇంట్లో సంక్రాంతి సంబురాలు

(మొదటి పేజీ తరువాయి)

వేడుకలకు ప్రధాని మోదీతోపాటు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, జ్యోతిరాదిత్య సింధియా, మనోహర్ లాల్ కట్టర్, పెమ్మసాని చంద్రశేఖర్, బండి సంజ య్, సతీశ్‌చంద్ర దూబే, శ్రీనివాస్ వర్మ, సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, గోడెం నగేశ్, బాలశౌ రి, అనురాగ్ ఠాకూర్, సహా పలువురు తెలంగాణ, ఏపీ, జాతీయ బీజేపీ నేతలు భారీగా వేడుకలకు హాజరయ్యారు. కేంద్ర మంత్రి నివాసానికి చేరుకున్న ప్రధాని మోదీకి కిషన్‌రెడ్డి, చిరంజీవి, పెమ్మసాని చంద్రశేఖర్ సాదర స్వాగతం పలికారు. సంక్రాంతి వేడుకల సందర్భంగా తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా కిషన్‌రెడ్డి ఇంటిని ముస్తాబు చేశారు. అతిథులకు నోరూరించే తెలంగాణ వంటకాలను రుచి చూపించారు.

**అత్భుతమైన సాంస్కృతిక ఉత్సవాన్ని చూసి ఆనందించా..**

"నా మిత్రుడు, మంత్రివర్గ సహచరుడు కిషన్‌రెడ్డి ఇంటిలో ఏర్పాటు చేసిన సంక్రాంతి ఉత్సవాలను వెళ్లాను. అత్భుతమైన సాంస్కృతిక ఉత్సవాన్ని చూసి ఎంతో ఆనందించాను. దేశమంతటా ప్రజలు సంక్రాంతి, పొంగల్‌ను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. ఇది మన సంస్కృతిలోనూ వ్యవసాయ సంప్రదాయాల్లోనూ అంతర్భాగమైన కృతజ్ఞత, సమృద్ధి, పునరుద్ధరణల వేడుక. అందరికీ సంక్రాంతి, పొంగల్ శుభాకాంక్షలు. ఆనందం, మంచి ఆరోగ్యంతో పాటు రాబోయే కాలంలో మరింత సుసంపన్నమైన పంట చేతికి అందాలని కోరుకుంటున్నాను.." అంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు.

# ఇందూరులోనే బోర్డు

**నిజామాబాద్, జనవరి 13:** తెలంగాణలోని పసుపు రైతుల చిరకాల కోరిక నెరవేరింది. ఎన్నికలకే పరిమితం అయ్యిందనుకున్న పసుపు బోర్డు ఏర్పాటు ఎట్టకేలకు సాకారం అయ్యింది. నిజామాబాద్ జిల్లాకేంద్రంగా జాతీయ పసుపు బోర్డు కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలు వడింది. రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి కానుకగా మంగళవారం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్ వర్చువల్‌గా పసుపు బోర్డును ప్రారంభించను న్నారు. తదుపరి బోర్డు పాలకవర్గాన్ని అధికారికంగా ప్రకటించనున్నారు. పసుపు బోర్డు ఏర్పాటు కోసం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ విజ్ఞాపన మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023 అక్టోబర్ 1న మహబూబ్‌నగర్‌లో జరిగిన బహిరంగ సభలో తెలంగాణకు పసుపు బోర్డు ఇస్తున్నట్టు ప్రకటించారు. 2019 ఎన్నికల సమయంలో పసుపు బోర్డు ఏర్పాటు చేయిస్తానని ఎంపీ అర్వింద్ బాండ్ పేపర్ సైతం రాసిచ్చారు. అప్పటి నుంచి కేంద్రం వద్ద ఆయన ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి. కొద్దిరోజులుగా పసుపు బోర్డు ప్రయత్నాలు నిలిచి పోయాయి. ఈ విషయంలో ఎంపీ అర్వింద్.. కేంద్ర మంత్రులతోపాటు వ్యవసాయ మంత్రులతో అనేకమార్లు పసుపు బోర్డు విషయమై ప్రస్తావించారు. నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ప్రాధాన్యతను, పసుపు నాణ్యతను, అంతర్జాతీయ మార్కెట్‌లో గల డిమాండ్‌ను బీజేపీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తూనే ఉన్నారు. పసుపు బోర్డు విషయం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రతిపక్షాలకు బ్రహ్మ స్త్రంగా మారిన విషయాన్ని కూడా కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఎట్టకేలకు నిజామాబాద్ జిల్లాలోనే పసుపు బోర్డు ఏర్పాటు చేయడంతోపాటు జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా జిల్లాకే చెందిన పల్లె గంగారెడ్డిని నియమిస్తున్నట్టు కేంద్రం ప్రకటించింది. దీంతో జిల్లా రైతుల్లో ఉత్సాహం నిండింది. గత ఎన్నికల్లో మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో పసుపు బోర్డు మహారాష్ట్ర సాంగ్లీకి తరలిస్తారని ప్రచారం జోరుగా సాగింది. ప్రతిపక్షాలు సైతం ఈ అంశాన్ని ఎన్నికల్లో విస్తృత స్థాయిలో ప్రచారం చేశాయి. ఎట్టకేలకు కేంద్రం స్పం దించి నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పసుపు బోర్డును ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించడంతో ప్రతిపక్షాల విమర్శలకు తావులేకుండా చేసింది.

**నేడు ప్రారంభ సమావేశం**

జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవ సమావేశాన్ని మంగళవారం ఉదయం 10 గంటలకు నిజామాబాద్‌లోని నిఖిల్ సాయి హోటల్‌లో ఏర్పాటు చేయనున్నట్టు స్పైసెస్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఓ ప్రకటనలో తెలిపింది. కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్ వర్చువల్‌గా పసుపు బోర్డును ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, స్పైసెస్ బోర్డ్ సెక్రటరీ పీ హేమలత, జాయింట్ సెక్రటరీ యాంగ్ జంగ్ షార్ప్‌తో పాటు స్పైసెస్ బోర్డు డైరెక్టర్ ఏబి రేమాశ్రీ హాజరు కానున్నట్టు తెలిపింది.

# వందేళ్లు సేవలు అందించేలా ఉస్మానియా

**కొత్త డిజైన్లను పరిశీలించిన సీఎం రేవంత్‌రెడ్డి**

**నెలాఖరులోగా నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశం**

**హైదరాబాద్, జనవరి 13:** ఈ నెలాఖరు నాటికి ఉస్మానియా కొత్త హాస్పిటల్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సందర్భంగా ప్రభుత్వం అందుకు సంబంధించిన కార్యాచరణ వేగవంతం చేసింది. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో ఉస్మానియా కొత్త హాస్పిటల్ పనులకు సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ పనులు చేపడ్తున్న ఆర్‌అండ్‌బీ శాఖ రూపొందించిన కొత్త హాస్పిటల్ డిజైన్లను ఆయన పరిశీలించారు. ఈనెలాఖరులోగా ఉస్మానియా కొత్త ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఇప్పుడు నిర్మించబోయే హాస్పిటల్ వందేళ్ల వరకు ప్రజలకు సేవలు అందించేలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ నెల 11న ఇదే అంశంపై రివ్యూ చేసిన ముఖ్యమంత్రి ఉస్మానియా కొత్త ఆస్పత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలని ఆదేశించారు. ఆమేరకు సోమవారం సరికొత్త డిజైన్లను పరిశీలించారు.

# 4 పథకాలకు 45 వేల కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

బోనస్ అందించామని స్పష్టంచేశారు.

**26న 4 కొత్త పథకాలకు శ్రీకారం**

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్‌కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలను గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయాలని నిర్ణయించిందని భట్టి వెల్లడించారు. ఈ పథకాల అమలుకు ప్రభుత్వం రూ.45 వేల కోట్లకు పైగా ఖర్చు చేయబోతుం దని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లకు రూ.22,500 కోట్లు, రైతు భరోసాకు రూ.18 వేల కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల జారీ కోసం అదనంగా ఖర్చుచేయాల్సి ఉన్నదనీ.. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అమలు చేస్తున్నామని స్పష్టంచేశారు. ప్రతి పథకంపై సంపూర్ణంగా చర్చించి, మార్గదర్శకాలు జారీ చేశామని తెలిపారు.

**సాగు భూములకే రైతు భరోసా**

వ్యవసాయ యోగ్యమైన భూమి ప్రతి ఎకరాకు రైతు భరోసా సాయం రూ.12 వేలు అందిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. ఉపాధి హామీ జాబ్ కార్డు ఉండి భూమి లేని వ్యవసాయ కుటుంబాలు 20 రోజులు ఉపాధి పని చేస్తే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలవుతుందని చెప్పారు. ఎంత మంది రైతులకు ఎంత రుణమాఫీ జరిగింది.. ఎంత మంది రైతు భరోసా వస్తుంది.. బోనస్ వచ్చిన రైతుల వివరాలను తెలియజేస్తూ గ్రామాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు.

**పథకాలు అనర్హులకు అందకూడదు : మంత్రి కోమటిరెడ్డి**

ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పలు గ్యారెంటీల పథకాలను అమలు చేశామని ఖమ్మం మంత్రి కోమటిరెడి వెంకట్‌రెడ్డి తెలిపారు. పేదలకు అత్యంత చేరువయ్యే రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్‌కార్డుల జారీ పకడ్బందీగా చేపడతామని చెప్పారు. అర్హులకు పథకాలు చేరడం ఎంత ముఖ్యమో.. అనర్హులకు అందకుండా చూడటం కూడా కీలకమని పేర్కొన్నారు. గత పాలకుల హయాంలో రేషన్‌కార్డులు అందలేదని, అర్హులందరికీ ప్రస్తుతం రేషన్‌కార్డులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాబోయే 10 రోజులు అధికారులు కష్టపడి గ్రామాల్లో తిరిగి అర్హులను ఎంపిక చేయాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా పక్కాగా కార్యక్రమాలు అమలుచేయాలని ఆదేశించారు.

**రేషన్ కార్డుల జారీలో మానవీయంగా ఉండాలి: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

నూతన రేషన్‌కార్డుల జారీ అంశంలో అధికారులు మానవీయ కోణంలో పని చేయాలని మంత్రి ఉత్తకుమార్‌రెడ్డి సూచించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుకు భారీగా నిధులు ఖర్చు చేస్తున్నామన్నారు. ఈ అంశాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు వివరించాలని సూచించారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ నాయకత్వంలో ఆహారభద్రత చట్టాన్ని ప్రవేశపెట్టామని, నూతన రేషన్ కార్డుల జారీ, కార్డుల్లో నూతన సభ్యుల నమోదు వివరాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని స్పష్టంచేశారు. ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్నబియ్యం ఉచితంగా ఇస్తామని అన్నారు. ఏటా సన్న బియ్యం మీద రూ.11 కోట్ల నుంచి రూ.12 వేల కోట్లు ఖర్చు చేయబోతున్నామని వెల్లడించారు.

**మార్గదర్శకాలనుగుణంగా రైతు భరోసా : మంత్రి తుమ్మల**

అధికారులు అప్రమత్తంగా ఉంటూ వ్యవసాయ యోగ్యం కాని భూములకు ఎక్కడా పెట్టుబడి సాయం చేరకుండా జాగ్రత్త పడాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి అర్హుడికి సహాయం అందేలా చూడాలని చెప్పారు. లేఔట్, నాలా, భూసేకరణ, పరిశ్రమలు, మైనింగ్ భూముల సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ గ్రామ శాటిలైట్ మ్యాప్ వాడుతూ పారదర్శకంగా అర్హులను ఎంపిక ఉండాలని సూచించారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు పంట వేసినా, వేయకపోయినా రైతు భరోసా అందుతుందని చెప్పారు.

**పారదర్శకంగా అర్హుల ఎంపిక: మంత్రి పొంగులేటి**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు పథకాలను ప్రభుత్వం అమలు చేయబోతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దీనికి సంబంధించిన విధి విధానాలు క్యాబినెట్ ఆమోదించిందని చెప్పారు. ప్రభుత్వ ఆలోచనలను అధికారులు పక్కాగా అమలు చేయాలని, ఎక్కడా ఎటువంటి తప్పు జరగడానికి వీలులేదని స్పష్టంచేశారు. అర్హుల ఎంపిక పారదర్శకంగా జరగాలని ఆదేశించారు. ప్రతి గ్రామ సభలో ఈ పథకాలు నిరంతర ప్రక్రియ అని చెప్పాలని కోరారు. పథకాల డైడ్‌లైన్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో పేదలకు కులమతాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు.

**పథకాల అమలుకు డాటా కీలకం: ఎంపీ రఘురామరెడ్డి**

ప్రభుత్వ పథకాలు విజయవంతంగా అమలు చేసేందుకు డాటా చాలా కీలకమని, అధికారులు వివరాలు సరిగ్గా నమోదు చేస్తేనే అర్హులకు ఫలితాలు అందుతాయని ఖమ్మం ఎంపీ రఘురామరెడ్డి అన్నారు. మహబూబాబాద్ ఎంపి పోరిక బాలరాంనాయక్ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న గిరిజన, ఇతరులకు బ్యాంకులలో రుణాలు కూడా అందడం లేదని, దీనిని పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావ్, ఆదినారాయణ, రాందాస్‌నాయక్, మట్టా రాగమయి దయానంద్, ఐటీడీఏ పీవో రాహుల్, అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్, భద్రాద్రి ఎస్పీ రోహిత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభల్లో జాబితా

**కలెక్టర్లు, హైదరాబాద్‌లో కమిషనర్ పరిశీలన**

**కమిటీ సిఫార్సుకు అనుగుణంగా ఎంపిక**

**26 నుంచే అర్హులకు నూతన కార్డుల జారీ**


**కొత్త రేషన్‌కార్డుల జారీకి మార్గదర్శకాలు**



**హైదరాబాద్, జనవరి 13:** ఈ నెల 26 నుంచి పౌర సరఫరాల శాఖ -ఆహార భద్రత(రేషన్) కార్డు లు జారీ కానున్నాయని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈనేప థ్యంలో సోమవారం కొత్త రేషన్ కార్డు ల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిం ది. క్యాబినెట్ సబ్ కమిటీ సిఫారసుకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రి య జరగనున్నది. దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత కులగణన సర్వేను ఆధారం చేసుకుని రేషన్ కార్డు లేని కుటుంబాల జాబితాను జిల్లాల్లో కలెక్టర్, హైదరాబాద్ మహానగరంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ కార్యాలయానికి క్షేత్రస్థాయి పరిశీలన కోసం పంపి స్తారు. మండల స్థాయిలో ఎంపీడీవో, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా వ్యవహరిస్తారు. ముసాయిదా జాబితాను గ్రామ సభ, వార్డుల్లో ప్రదర్శిస్తారు. అక్కడే చదివి వినిపించి చర్చించిన తర్వాత జాబితాకు ఆమోదం లభిస్తుంది. ఆహార భద్రత కార్డుల్లో సభ్యుల మార్పు లు చేర్పులు కూడా చేయనున్నారు. అర్హత కలిగిన కుటుం బాలకు ఈ నెల 26 నుంచి పౌర సరఫరాల శాఖ కొత్త ఆహార భద్రత కార్డులు జారీ చేయనున్నది. దీంతో ఏండ్లు గా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు పెద్ద ఊర టనే చెప్పవచ్చు. పలు పథకాలకు రేషన్ కార్డే ఆధారం కావ డంతో ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# కేంద్ర జలసంఘం అధ్యక్షుడిగా ముఖేశ్ కుమార్ సిన్హా

**ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం**



**హైదరాబాద్, జనవరి 13:** కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) అధ్యక్షుడిగా ముఖేశ్ కుమార్ సిన్హాను కేంద్ర ప్రభుత్వం నియమించింది. కేంద్ర క్యాబినెట్ నియామక కమిటీ ఆయన పేరును సిఫారసు చేయగా, ఈ మేరకు కేంద్ర సిబ్బంది, శిక్షణ మంత్రిత్వ శాఖ నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ముఖేశ్‌కుమార్ హైదరాబాద్‌లోని గోదావరి యాజమాన్య బోర్డు(జీఆర్‌ఎంబీ) చైర్మన్‌గా పనిచేస్తున్నారు.

# కూలీల కడుపు కొట్టేందుకు చేతులు ఎలా వచ్చాయి?: హరీశ్ రావు

**హైదరాబాద్:** ప్రజా ప్రభుత్వంగా ప్రచారం చేసుకునే కాంగ్రెస్ రైతులను అడుగడుగునా దగా చేస్తున్నదని బీఆర్‌ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ లో రూ.2,750 కోట్ల రుణమాఫీ చెక్కు ఇచ్చి రెండు నెలలవుతున్న ఇంకా రైతుల ఖాతాల్లో డబ్బులు ఎందుకు పడలేదు..? అని ప్రశ్నించారు. ఇచ్చిన చెక్కు డమ్మీనా..? లేదా చెక్కు బౌన్స్ అయిందా..? అని హరీశ్ రావు అడిగారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు ఇచ్చిన మాట తప్పినందుకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రైతులందరూ కలిసి ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అక్కడ బీఆర్‌ఎస్ పై అన్ని అబద్దాలు చెప్పారని హరీశ్ రావు విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ హయాంలో మహబూబ్ నగర్ జిల్లాలో ఒక్క ప్రాజెక్టు పూర్తి కాలేదని, ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదని గోబెల్స్ ను మించిపోయి అబద్దాలు భట్టి విక్రమార్క చెప్తున్నారని ఆరోపించారు. అయితే బహిరంగ చర్చకు సిద్ధమా అని హరీశ్ రావు, భట్టికి సవాల్ చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో దళిత గిరిజన బీసీ రైతుల కడుపు కొట్టడమేన్నారు.



కూలీల కడుపు కొట్టేందుకు మీకు చేతులు ఎలా వచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోటి మంది వ్యవసాయ కూలీలు ఉంటే పది లక్షల మందికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామంటున్నారు. కాంగ్రెస్ సర్కార్ 90 శాతం ఎగ్గొట్టి, రకరకాల కారణాలతో కోతలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మట్టిపనికి వెళ్లే 90 లక్షల మంది రైతు కూలీలకు పథకం ఎగ్గొట్టడం దుర్మార్గమన్నారు. సంక్రాంతి పండగకు ఊర్లకు వెళ్ళిన వాళ్ళు రైతులతో చర్చలు జరిపి, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మోసాలను ప్రతి ఒక్కరికీ చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని హరీశ్ రావు భరోసా ఇచ్చారు.

# కొత్త ఉత్సాహంతో ముందుకెళ్లాలి

**మన సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాలి: కవిత**



మన పండుగలు, సంస్కృతిని యథాతథంగా భవిష్యత్ తరాలకు అందించాలని, హైదరాబాద్ నడిబొడ్డున పల్లెవాతావరణాన్ని సృష్టించి, భోగి వేడుకలు నిర్వహించడం హర్షణీయమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో సోమవారం కేబీఆర్ పార్కులో నిర్వహించిన సంక్రాంతి సంబురాల్లో భోగి మంటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, గంగిరెద్దుల ఆటలు అందరినీ అలరించాయి. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న కవిత.. రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగలో.. భోగి అంటేనే ప్రతికూలతను వదిలిపెట్టి నూతనోత్సాహంతో ముందుకు వెళ్లడమని.. దీన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రజలు కొత్త ఉత్సాహంతో ముందడుగు వేయాలని కవిత పిలుపునిచ్చారు.

# పాడి కౌశిక్‌రెడ్డిపై కేసులు బేషరతుగా ఎత్తివేయాలి

**భగత్‌నగర్, జనవరి 13:** హుజూరాబాద్ శాసన సభ్యుడు కౌశిక్‌రెడ్డిపై పెట్టిన కేసులను బేషరతుగా ఎత్తివేయాలని మాజీ మంత్రి, కరీంనగర్ శాసన సభ్యుడు గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. సోమవారం కరీంనగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం కలెక్టరేట్‌లో జరిగిన సంఘటనపై రాష్ట్రానికి చెందిన ముగ్గురు మంత్రులు బాధ్యత వహించాలన్నారు. కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశం పూర్తిగా మంత్రుల ఆజమాయిషిలో జరగాల్సిన సమావేశంలో పోలీసులు ఒక ఎమ్మెల్యేను లాక్కెళుతుంటే ఆపాల్సిన మంత్రులు ఏం మాట్లాడకుండా ఉన్నారన్నారు. ఎమ్మెల్యేపై జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పరసర్పర ఆరోపణలు చేసుకున్నా ఏక పక్షంగా



పోలీసులు పాడి కౌశిక్‌రెడ్డిని లాక్కెళ్లారని విమర్శించారు. చట్ట సభల ప్రతినిధులపై ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సమావేశానికి ప్రభుత్వ ఆహ్వానం మేరకు వెళ్లామన్నారు. రేషన్ కార్డులు అందించి ఇందిరమ్మ ఇళ్లను అందివ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కేటాయించే పేదలపై పర్మిషన్ల భారం పడకుండా చూడాలన్నారు. ఉపాధి కూలీలు 20 రోజులు పనిచేస్తే 12 వేలు ఇస్తామన్నారని, గ్రామాల్లో ఉపాధి హామి కూలీకి వెళ్లకుండా చాలా మంది ఉంటారన్నారు. గ్రామ సభలు నిర్వహించి గ్రామాల్లో అర్హులైన కూలీలందరికి 12 వేలు అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లపై ఎన్నో అనుమానాలు ఉన్నాయని, వాటన్నింటిపై వివరణ ఇవ్వాలన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

**వారి అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా...**

**ఇస్నాపూర్ మత్స్యకారులతో భేటీ..**

**పారిశ్రామిక వాడలో మత్స్యకారుల పరిస్థితులు ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి..**

**సంబంధిత శాఖ మంత్రి కొండా సురేఖకి లేఖ.**

**సంక్రాంతి తర్వాత స్థానిక నాయకులతో కలిసి మంత్రి అందజేత.**

**అందరి సహకారంతో త్వరలో ఆమోదయోగ్యమైన నిర్ణయం.**

**నీలం మధు ముదిరాజ్.**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : మత్స్యకారుల సంక్షేమానికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం ఇస్నాపూర్ మత్స్యకారులతో భేటీ సందర్భంగా వారు గత కొన్ని సంవత్సరాలుగా మత్స్యశాఖలో సభ్యత్వం మరియు కాలుష్యం వలన జీవనోపాధి సమస్యపై నీలం మధుతో చర్చించారు, ఈ విషయంపై నీలం స్పందిస్తూ కొంత కాలం ముందే ఈ సమస్యపై తాను డీఫ్ఓ,పీసీబీ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని అధికారులు పరిష్కార చర్యల దిశగా అడుగులేస్తున్నారని మరియు ఇస్నాపూర్ గ్రామంలో నూతన సంఘం ఏర్పాటుకు సహకరించడం జరిగింది అని గుర్తుచేశారు.

నీలం మధు మాట్లాడుతూ పాశమైలారం పారిశ్రామిక వాడలో వెలువడుతున్న కాలుష్యం కారణంగా ఇస్నాపూర్,చిట్కుల్ ప్రాంతంలో చెరువులు విషపూరితంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల నుంచి వస్తున్న వ్యర్థ జలాలు చెరువులో కలవడం వల్ల ఇప్పటికే ఈ ప్రాంతంలో చాలా చెరువులలో చేపల పెంపకం చేయలేకపోతున్నారు అని మరియు కొన్ని చెరువులలో చేప పిల్లలు మృత్యువాత పడుతున్నాయన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని, సంబంధిత మంత్రి కొండా సురేఖ కి లేఖ ఇద్దామని తెలిపారు. ఏ ఏ పరిశ్రమల ద్వారా చెరువులకు నష్టం జరుగుతుందన్న విషయాన్ని నిగ్గు తేల్చేందుకుగాను పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఆదేశాలు జారీ చేయాలని మంత్రికి సంక్రాంతి తర్వాత విన్నవిద్దామన్నారు. దానికి తోడు కొన్ని చెరువుల్లో కాలుష్యం వల్ల చేపల పెంపకనికి అనువుగా లేకపోవడంతో ఇక్కడ మత్స్యకార సభ్యులకు సొసైటీలో సభ్యత్వం కల్పించే విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన తెలిపారు. దీంతో ఇక్కడ మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలలో అర్హత సాధించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాశమైలారం పారిశ్రామికవాడలో నెలకొన్న ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇక్కడి మత్స్యకారులను ప్రత్యేకంగా గుర్తించి జిల్లా మత్స్యకార సహకార సంఘంలో సభ్యులుగా చేర్చుకోవాలని గతంలోనే తీర్మానించడం జరిగిందన్నారు.

నియోజకవర్గంలోని నాయకుల సహకారంతో ఈ విషయంలో ఇప్పటికే ముందడుగు వేసామని వివరించారు. త్వరలో చెరువుల కాలుష్యానికి సంబంధించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సహకారంతో పూర్తి సర్వే నిర్వహించి విష జలాలను విడుదల చేస్తూ చెరువుల కాలుష్యం, జీవనోపాధి లేకపోవడానికి మరియు చేపల మృతికి కారణమవుతున్న పరిశ్రమలను గుర్తించి వాటి ద్వారా మత్స్యకారులకు ప్రతి సంవత్సరం నష్టపరిహారాన్ని అందించే విధంగా పీసీబీ సిపార్సుకు కృషి చేస్తామన్నారు. చేపల పెంపకానికి అనువు కానీ చెరువుల ప్రాంతాలలోని మత్స్యకారులను ప్రత్యేకంగా గుర్తించి ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని పథకాలకు వారిని అర్హులు చేసే విధంగా నిర్ణయం తీసుకునేలా ప్రభుత్వాన్ని ఒప్పిస్తామన్నారు. అందరి సహకారంతో నియోజకవర్గంలో మత్స్యకారుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నీలం మధు స్పష్టం చేశారు. మత్స్యకారుల సభ్యత్వ,జీవనోపాధి విషయంలో సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని గ్రామస్థులు ఈ సందర్భంగా తెలియచేశారు,ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు మన్నే రాఘవేందర్, పెంటయ్య, నర్సింలు, వెంకటేశ్, గోపాల్, రవి, మల్లేష్, మనోహర్, శ్రీనివాస్,మల్లేశం, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



సాయిబాబా కాలనీలోని అర్జున్ హైట్స్ అపార్ట్మెంట్ గుమ్మం ముందు భోగిమంటలతో సంబరాలు జరుపుకుంటున్న అపార్ట్మెంట్ వాసుల దృశ్యం.

- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బాలానగర్ సీఐ నర్సింహా రాజు



బాలానగర్ బీ జనవరి 13(వాయిస్ టుడే) సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని తెలుగు వారి పండుగ సంక్రాంతి సందర్భంగా తెలుగు ప్రజలకు బాలానగర్ సీఐ నర్సింహా రాజు సోమవారం కొత్త కాంతులను తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి మీకు సుఖసంతోషాలను, భోగభాగ్యాలను కనుమ కమనీయమైన అనుభూతులను అందించాలని, స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలందరూ సంతోషంగా తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబురాలు జరుపుకోవాలని అన్నారు. పతంగులు ఎగరవేసేటప్పుడు పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



## ముగ్గులకు సంస్కృతి సంప్రదాయాల్లో ఎంతో విశిష్టత

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ముగ్గులకు హిందూ సంస్కృతి సంప్రదాయాల్లో ఎంతో విశిష్టత ఉందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సోమవారం మండల పరిధిలోని ముత్తంగి సాయి ప్రియ కాలనీలో సీనియర్ నాయకులు ఆబేద్, మేరాజ్ ఖాన్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మహిళల కోసం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పండగ విశిష్టతను ప్రతిబింబించేలా ముగ్గులు వేయడం పట్ల ఆయన మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోటీలలో పాల్గొన్న 126 మంది మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఉపేందర్, మాజీ వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, రామకృష్ణ, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

## నారాయణ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**విద్యార్థులను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు సహకరించాలి**

**నారాయణ విద్యా సంస్థల ఏజియం వేణుగోపాల్**




కూకట్ పల్లి : జనవరి13(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానందనగర్ డివిజన్ పరది మాధవరం కాలనీలో నారాయణ పాఠశాల విద్యార్థులు ముందుస్తు సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లులు ప్రముఖ పాత్ర వహించి ముగ్గుల పోటీలలో పాల్గొని వారి ప్రతిభ చూపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నారాయణ విద్యా సంస్థల ఏ. జి. యం వేణుగోపాల్ మాట్లాడుతూ మా పాఠశాలలో కుల మత బేధాలు లేకుండా అన్ని పండులను ఒక ఉత్సవంగా జరుపుకుంటామని, అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పుడూ మాకు సహకరిస్తారని అదేవిధంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో వారి సహాయ సహకారాలు మాకు తోడుంటే ప్రతి ఒక్క విద్యార్థిని గొప్ప స్థానంలో నిలబెట్టగలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్వేత, ఆర్.ఐ. కృష్ణగారు. ఏ ఓ అవినాష్, అకడమిక్ డీన్ ప్రత్యూష, వైస్ ప్రిన్సిపల్స్ కవిత, లక్ష్మి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కన్నుల పండువగా గోదాదేవి కళ్యాణ వేడుకలు

### ప్రత్యేక పూజలు పాల్గొన్న కాంగ్రెస్ నేత బండి రమేష్

కూకట్‌పల్లి, జనవరి 13(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో కొలువైవున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం గోదాదేవి కళ్యాణం కన్నుల విందుగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నాగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతం కళ్యాణోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించు కుని భక్తులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు దేవతా కళ్యాణోత్సవాలతో పోలిస్తే గోదా రంగనాథుల గోదా కళ్యాణం ప్రత్యేకతకు రెండు కారణాలు ఉన్నాయి. గోదాదేవి అద్భుతమైన వ్రతాన్ని ఆచరించి ప్రబంధాన్ని అందించింది. విగ్రహ స్వరూపుడైన భగవంతుణ్ణి కదిలేట్టు చేసుకుంది. ఇదే అమ్మవారి గొప్పతనం విగ్రహాన్ని, దైవమని విశ్వసించి చెప్పినట్లుగా పిలిచినట్లుగా భక్తులు విశ్వసిస్తారని తెలిపారు. కళ్యాణోత్సవం సందర్భం గా దేవేరులను పూలతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలం కరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. ఈ కార్యక్రమంలో తూము వేణు కుక్కల రమేష్, తూము సంతోష్, రాజ్ పటేల్, బాల నరసింహ, కిట్టు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి సందర్భంగా జాతీయ పతాకంపై అవగాహన కల్పించిన చెతన ఫౌండేషన్ అధ్యక్షులు కేశబోయిన శ్రీధర్

హిమాయత్ నగర్:- జనవరి 13బీ( వాయిస్ టూ డే): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని, చెతన ఫౌండేషన్ అధ్యక్షులు కేశబోయిన శ్రీధర్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ పరిసర ప్రాంతాల్లో చిన్నారులకు జాతీయ పతాక ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు గాంధీ కట్టర్, మల్లికార్జున నగర్, ఆధర్శ్ బస్తి వంటి ప్రాంతాల్లో జరిగాయి.సుమారు 400 మంది చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని, జాతీయ పతాకం యొక్క చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యత గురించి అవగాహన పొందారు. సంక్రాంతి పండుగ సమయంలో పిల్లల్లో దేశభక్తి భావనను పెంచడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సుధాకర్, శ్రీశైలం, రమేశ్, కార్తిక ముదిరాజ్, భరత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. వారు చిన్నారులతో కలిసి జాతీయ పతాకం ప్రాముఖ్యతను తెలియచేసారు. ఈ సందర్భంగా కేశబోయిన శ్రీధర్ మాట్లాడుతూ, “సంక్రాంతి మన సంస్కృతిని, ఐక్యతను ప్రతిబింబించే పండుగ. పిల్లలలో జాతీయ పతాకం పట్ల గౌరవం, దేశభక్తి భావనను పెంపొందించడమే మా లక్ష్యం” అన్నారు. ప్రజల నుండి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, చెతన ఫౌండేషన్ సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని కేశబోయిన శ్రీధర్ తెలిపారు.



## పతంగుల పంపిణీ చేసిన కార్పొరేటర్ బాబా ఫాసిఉద్దీన్

జూబ్లీహిల్స్ జనవరి 13( వాయిస్ టుడే): సంక్రాంతి పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పతంగులు బొరబండ లోని ప్రతి డివిజన్లో బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో తన చేతులమీదుగా నాయకులకు చిన్నారులకు పతంగులు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భోగి,పుష్య మాస సోమవారం పౌర్ణమి ఆరుద్ర నక్షత్రం.. శివ ముక్కోటి దర్శించుకోవడం సంతోషకరం

**శ్రీ కాలభైరవ ప్రధాన అర్చకులు కన్నయ్య**

**110 సంవత్సరాలలో వచ్చిన విశేష సోమవారం రావడాన్ని శివ ముక్కోటిలో శివుడిని దర్శించుకోవడం ఎంతో భాగ్యం: కన్నయ్య పంతులు**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- భోగి,పుష్య మాసం,సోమవారం, పౌర్ణమి ఆరుద్ర నక్షత్రం, 110 సంవత్సరాలలో వచ్చిన విశేష సోమవారం రావడాన్ని శివ ముక్కోటి అంటారని, సోమవారం రోజు ఒక్కరోజు శివాలయములో శివరాధనతో శివుని కొలిస్తే కోటి శివారాధనలు చేసిన పుణ్యం కలుగుతుందని ఉప్పల్ మెట్రో భగాయత్తులో గల శ్రీ కాలభైరవ స్వామి ప్రధాన అర్చకులు కన్నయ్య పంతులు అన్నారు. అందుకుగాను భక్తులు, మహిళా మణులు ఉదయాన్నే తలస్నానమాచరించి మంచిగా ముస్తాబై సోమవారం కృపలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. అదేవిధంగా బొప్పన చెరువు మైసమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో రావడం అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించడం ఆనందదాయకమని మైసమ్మ తల్లి ఆలయ అర్చకులు సుమన్ అన్నారు.



భోగి పండుగను పురస్కరించుకొని భోగి మంటల ద్వారా చలి కాపుకుంటూ భోగి,సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్న ఉప్పల్ హెచ్ఎండిఏ మెట్రో వాకర్స్ అసోసియేషన్ సభ్యుల దృశ్యం.

- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)



## భోగి మంటలు వెలిగించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిలయం ముందు భోగి మంటలు వెలిగించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ భోగి మంటల ద్వారా కష్టాలు నష్టాలు వెళ్లిపోయి భోగభాగ్యాలు కలగాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరుకున్నారు.ఈ భోగి మంటలు కార్యక్రమంలో యాదగిరిగుట్ట కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ గోదా రంగనాదుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- భోగి పండుగను పురస్కరించుకొని రాజపేట మండలం రఘునాథపూర్ గ్రామంలో శ్రీ గోదా రంగనాదుల తిరు కళ్యాణ మహోత్సవంలో,అదేవిధంగా రేణికుంట గ్రామంలో సంకల్ప సిద్ధి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ గోదా రంగనాదుల తిరు కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిరు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేటితో 2 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కొండగట్టు గిరి ప్రదక్షిణ

జగిత్యాల్.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 13: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు గిరి ప్రదక్షణ చిలుకూరు శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మారాం మహారాజ్ ఆధ్వర్యంలో నేటితో రెండు సంవత్సరాలు పూర్తయింది. రెండు సంవత్సరాల క్రితం భక్తులతో కలిసి ప్రతి పౌర్ణమి రోజున ప్రారంభించిన గిరిప్రదక్షిణ నిరంతరాయంగా నేటి తో రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ప్రతి పౌర్ణమి రోజు సుమారు 3 వందల మంది రామనామ స్మరణ తో 8 కిలోమీటర్ల మేర గిరి చుట్టూ కాలినడకతో భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. సనాతన ధర్మం కోసం హిందూ శక్తి ఐక్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఆలయాల విశిష్టత ప్రతి ఒక్కరికి తెలిసేందుకు గిరి ప్రదక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు శ్రీనివాస్ నామదేయుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ అందించారు. ప్రతి పౌర్ణమి రోజు గిరి ప్రదక్షణ నిరంతరాయంగా,నిర్విరామంగా జరుగుతుందని అర్చకులు ఆత్మారాం తెలిపారు.



## ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వారి చేయూత

మల్లాపూర్.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి13: జగిత్యాల్ జిల్లా మల్లాపూర్ మండలంలోని రామ్ నర్సయ్య అలాగే మెట్పల్లి మండలంలోని ఆత్మనగర్ గ్రామంలోని లింబాద్రి లకు ఇటీవల మరణించడం జరిగింది. వారిది నిరుపేద కుటుంబమని విషయం తెలుసుకున్న ట్రస్ట్ వారు ఆ కుటుంబాలను పరామర్శించి కావలసిన నిత్యావసర వస్తువుల 25కేజీ రైస్ బ్యాగ్ ఇవ్వడం జరిగింది.



# కోడి పందాలు స్థావరాల పసిగట్టేందుకు డ్రోన్ కెమెరాలు

### కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 13: కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు.సంక్రాంతి పండుగ నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో కోడి పందాలను నివారించే దిశగా జిల్లా పోలీసులు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.అందులో భాగంగా ఈ రోజు జిల్లా సరిహద్దుల్లో టాస్క్ ఫోర్స్ మరియు స్థానిక పోలీసుల చేత బృందాలు ఏర్పాటు చేసి డ్రోన్ కెమెరాల సహాయంతో తనిఖీలు చేపట్టడం జరిగిందని తెలిపారు.ద్విచక్ర వాహనాలతో సరిహద్దుల్లో పెట్రోలింగ్ పార్టీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఇప్పటికే కోడిపందేలను నియంత్రించేందుకు డివిజన్, మండల, గ్రామస్థాయిలో బృందాలను ఏర్పాటు చేసి నిలువరించేలా పకడ్బంధీగా ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు.జిల్లా పరిధిలో కోడిపందేలు, జూదం జరుగుతున్నాయని సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని అన్నారు. అదేవిధంగా



కోడిపందేలు,జూదం నిర్వహణకు తోటలు, భూములు, గెస్ట్ హౌస్ లు ఇచ్చి ప్రోత్సహించే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.డ్రోన్ కెమెరాల ద్వారా కోడి పందెలు, బెట్టింగ్, పేకాట శిబిరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయాలన్నారు. గత మూడు సంవత్సరాలుగా కోడిపందేలు నిర్వహించిన వారిని,కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కోడిపందేల నిర్వహణ నిషేధంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నామని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీసు అధికారులు మరియు సిబ్బందికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని తెలియజేశారు



## ఘనంగా గోదాదేవి రంగ నాయకుల కళ్యాణం

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి13: గిత్యాల్ జిల్లా మెటుపల్లి పట్టణంలోని ఎస్సారెస్పీ కోదండా రామలయంలో సోమవారం శ్రీ గోదాదేవి-రంగనాయకుల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.జగిత్యాల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజనమ్మ దంపతులు.. పాల్గొన్నారు. ఆలయ అధ్యక్షులు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొని తలంబ్రాలను తీసుకొచ్చారు... అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు చేసి కళ్యాణం జరిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రణవేని సుజాత సత్యనారాయణ,వైస్ చైర్మన్ బోయిన్ పల్లి చంద్రశేఖర్ రావు, కౌన్సిలర్లు,నాయకులు,భక్తులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు...

## చైనా మాంజాతో బాలుడి గొంతుకు గాయం



కమ్మర్‌పల్లి: పతంగులకు చైనా మాంజా వాడొద్దని పోలీసులు పదేపదే చెబుతున్నారు.. దుకాణాల్లో తనిఖీలు చేస్తున్నారు. వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నారు. కానీ కొందరు పెడచెవిన పెడుతున్నారు. కొందరు వ్యాపారులు అక్రమంగా విక్రయిస్తూనే ఉన్నారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లిలో చైనా మాంజా తగిలి బాలుడి గొంతు కోసుకుపోయింది. సోమవారం మధ్యాహ్నం డబ్బా సురేష్ తన కుమారుడు రఘును తీసుకొని ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. ఎగిరివచ్చిన గాలిపటం మాంజా మొదట సురేష్ భుజానికి గట్టిగా తగిలింది. చొక్కా గట్టిగా ఉండటంతో కొద్దిగా ఒరుసుకుపోయింది.. వెనకాల కూర్చున్న రుఘు గొంతుకు తాకడంతో కోసుకుపోయింది. వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. బైక్ వేగంగా లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్థులు చెప్పారు.

## కుమార్తెపై లైంగిక వేధింపులు.. ఇద్దరు భార్యల చేతిలో భర్త హతం



చివ్వెంల: ఇద్దరు కుమార్తెలు పుట్టిన తర్వాత వారసుడి కోసం మొదటి భార్య చెల్లెనే రెండో వివాహం చేసుకున్నాడు. పిల్లలు పెద్దవారవుతుండగా భర్త తాగుడుకు బానిసై కొద్దికాలంగా ఇద్దరు భార్యలను వేధిస్తున్నాడు. అంతటితో ఆగక ఉన్నత చదువులు అభ్యసిస్తున్న కుమార్తెపై కన్నేసిన కామాంధుడు ఆమెను లైంగిక వేధింపులకు గురిచేస్తుండడంతో తట్టుకోలేక భర్తను రోకలిబండతో మోది అంతమొందించారు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం గుర్రంతండాలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. గుర్రంతండాకు చెందిన రత్నావత్ సైదులు(40) ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన రమ్యను వివాహం చేసుకోగా ఇద్దరు కూతుళ్లు జన్మించారు. కొన్నాళ్ల తర్వాత మగబిడ్డ కావాలని మొదటి భార్య రమ్య చెల్లెలు సుమను పెళ్లి చేసుకున్నాడు. ఆమెకు కుమారుడు సంతానం కలుగగా వారంతా కలిసి ఉమ్మడిగా ఒకే ఇంటిలో ఉంటున్నారు.

మూడు నెలల క్రితం పెద్దభార్య చిన్న కూతురు అనారోగ్యం బారిన పడి చికిత్స పొందుతూ మృతి చెందింది. పెద్ద కూతురు హైదరాబాద్‌లో ఉన్నత చదువులు అభ్యసిస్తోంది. చిన్న కూతురు మృతి చెందినప్పటి నుంచి సైదులు మద్యానికి బానిసయ్యాడు. అప్పటి నుంచి అతని ప్రవర్తనలో మార్పు వచ్చి ఇద్దరు భార్యలను మానసికంగా వేధింపులకు గురి చేస్తుండేవాడు. ఇదే క్రమంలో పెద్ద కూతురు పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ లైంగికంగా వేధిస్తున్నాడు. హైదరాబాద్‌లో ఉంటున్న కూతురు ఈ నెల 12న సంక్రాంతి పర్వదినం సందర్భంగా తండాకు వచ్చింది. సూర్యాపేటలో నూతన దుస్తులు కొనుగోలు చేసుకొని ఇంటికొచ్చిన కూతురుతో అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు అర్ధరాత్రి లైంగిక వేధింపులకు పాల్పడటంతో విషయం తన తల్లులకు తెలిపింది. దీంతో అక్కాచెల్లెళ్లు కోపోద్రిక్తులయ్యారు. ఇక అతడు మారడని, తమతో పాటు కూతురు సైతం ఈ కష్టాలు పడాల్సిందేనా అంటూ కోపంతో ఇద్దరు భార్యలు కలిసి సైదులు మర్మాంగాలపై రోకలిబండతో చితక బాదగా అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ నిర్వహించారు. మృతుని చిన్నమ్మ కళావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి.మహేష్ తెలిపారు.



## కల్యాణ వైభోగమే..

నీలగిరి: గోదా రంగనాథ స్వామి కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. ధనుర్మాసంలో 30 రోజులు స్వామివారిని కొలిచి వరుణునిగా పొందిన రంగనాథ స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్త జనం తరలి వచ్చారు. స్థానిక రామగిరిలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో అమ్మవారి కల్యాణ వేడుకను కన్నుల పండువగా జరిపించారు. కల్యాణ మూర్తులను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దంపతులు, కలెక్టర్ ఇలా త్రిపాఠి దంపతులు పల్లకిలో కల్యాణ మండపం వరకు మోసుకొచ్చారు. వేద పండితులు ఆలయ అర్చకులు వేద మంత్రాలతో స్వామి వారి కల్యాణ మహోత్సవం జరిపించారు. అమ్మవారి కల్యాణ మహోత్సవం పూర్తయ్యే వరకు మంత్రి, కలెక్టర్ దంపతులు తిలకించారు. పురపాలిక ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందజేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ భాస్కర్ కల్యాణ మహోత్సవాన్ని పర్యవేక్షించారు. భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. నల్గొండ డీఎస్పీ ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు చేశారు.



## ప్రశ్నిస్తే దాడులు, అక్రమ కేసులు



భువనగిరి గంజ్: ప్రతిపక్ష పార్టీగా ప్రశ్నిస్తే అధికార కాంగ్రెస్ అక్రమ కేసుల పెట్టడంతో పాటు దాడులు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత ఆరోపించారు. భారాస జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, పార్లమెంట్ ఇన్‌ఛార్జి క్యామ మల్లేశంతో కలిసి సోమవారం విలేకరులతో మాట్లాడారు. రైతు భరోసా హామీ గురించి అడిగితే కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. పోలీసులు అక్కడే ఉన్నా అడ్డుకోలేదన్నారు. దాడులకు చేస్తే ఊరుకోమని మరోసారి పునరావృతమైతే సహించేదిలేదన్నారు. శాంతియుతంగా నిరసన చేపట్టేందుకు వెళ్లే తమను నిర్బంధించారని, అక్రమంగా అరెస్ట్ చేసి పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారన్నారు. ఆలేరులో కాంగ్రెస్ నాయకులు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని అందుకు పోలీసులు సహకరిస్తున్నారని ఆరోపించారు.

ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హింసను ప్రోత్సహించేలా మాట్లాడుతున్నాడని అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి క్యామ మల్లేష్ మాట్లాడుతూ.. పార్టీ కార్యాలయంపై దాడిచేసిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేయకుండా అలసత్వం వహించారని, వాహనంలో రాచమర్యాదలు కల్పిస్తూ తీసుకెళ్లడం విడ్డూరమన్నారు. భారాస జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వార్డు సభ్యుడిగా కూడా గెలవలేదని విమర్శిస్తున్నారని సీపీఐలో కార్యకర్త స్థాయి నుంచి పనిచేశానని 30 ఏళ్లపాటు సింగిల్‌విడో ఛైర్మన్‌గా పనిచేశానని తనను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి లేదన్నారు. సమావేశంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, నాయకులు జనగాం పాండు, కర్రి వెంకటయ్య, అజీమ్, బబ్లూ, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, సిరిసంగ సుభాష్, ర్యాకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**జనవరి 26 నుంచి నాలుగు నూతన కార్యక్రమాల అమలుకు శ్రీకారం**



పాలేరు, జనవరి -13 ( వాయిస్ టుడే ): అర్హులైన పేదలకు రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం, ఖమ్మం ఎం.పి. రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి కూసుమంచిలో 5 లక్షలతో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌజ్ నిర్మాణం, దుబ్బతండలో 146.16 లక్షలతో నిర్మించిన గృహ సముదాయాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచంలో తెలుగు మాట్లాడే ప్రతి ఒక్కరికీ, ప్రజలందరికీ సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.

పేదోడి చిరకాల స్వప్నం గత పదేళ్ల కాలంలో అలానే నిలిచి పోయిందని, 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత పరిధిలో 25 లక్షల 60 వేల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించామని, ప్రజలు మార్పు కావాలని ఆకాంక్షించి 2023 ఎన్నికల సమయంలో ఇందిరమ్మ రాజ్యానికి పట్టం కట్టారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే ఇందిరమ్మ ఇండ్లు, పేదవాడి చిరకాల ఆకాంక్షను నెరవేర్చె దిశగా కృషి చేస్తున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా, క్రమశిక్షణ పాటిస్తూ పేద ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి సంవత్సరంలోనే నాలుగు లక్షల 50 వేల ఇండ్లు నిర్మించాలని దృఢ సంకల్పంతో ఉన్నామన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 కు తక్కువ కాకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ఇంటి నిర్మాణం సంబంధించి ఆర్థిక సహాయం గ్రీన్ చానెల్ ద్వారా పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. శంకుస్థాపన చేసిన నమూనా ఇంటిని పండుగ సందర్భంగా ఈ రోజు ప్రారంభిస్తున్నామని తెలిపారు.

రాబోయే నాలుగు సంవత్సరాలలో తమ ప్రభుత్వం 20 లక్షలకు తగ్గకుండా పేదల కోసం ఇండ్లు నిర్మిస్తుందని అన్నారు. గతంలో ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు పూర్తి చేసి అర్హులకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కుల, మతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఎక్కడా దళారీలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిల దశకు వచ్చాక లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇళ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయలు, మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు.



రాష్ట్ర కేబినెట్ నిర్ణయం మేరకు జనవరి 26 నుంచి 4 పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతు భరోసా క్రింద వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేల ఆర్థిక సహాయం, రైతు కూలీల కుటుంబాలకు సంవత్సరానికి 12 వేలు, అర్హులైన పేదలకు నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభమవుతుందని అన్నారు. అనంతరం మంత్రి కూసుమంచి మండలం దుబ్బతాండ లో రూ. 146.16 లక్షల వ్యయంతో నిర్మించిన 29 ఇండ్లను ప్రారంభోత్సవం చేశారు. ఇండ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పన చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

కార్యక్రమంలో ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పట్టుదలతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టారని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీ పథకాల అమలు చేస్తున్నారని అన్నారు. జనవరి 26 నుంచి 4 కొత్త పథకాలను ప్రారంభిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, పేదలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా 400 చదరపు అడుగుల స్థలంలో 5 లక్షల రూపాయలతో నమూనా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం జరిగిందని, ప్రతి మండలంలో నమూనా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, పేద ప్రజలకు అందించే 5 లక్షల రూపాయలతో ఇండ్లు పూర్తవుతుందనే విశ్వాసం కల్పించేలా నమూనా ఇల్లు ఉందని అన్నారు. మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన ఇంటి నిర్మాణ పనులను 20 రోజుల వ్యవధిలో నమూనా ఇంటి నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేసిన ఈఈ పంచాయతీ రాజ్ కు అదనపు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, హౌజింగ్ పిడి బి. శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డిపిఓ ఆశాలత, ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం చేయడం అభినందనీయం



కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 13: తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తం అవసరమని తెలియజేయగాని వెంటనే స్పందించి తన జన్మదినం సందర్భంగా ఐవిఎఫ్ సభ్యులు కాపర్తి నాగరాజు తలసేమియా సికిల్ సెల్ సొసైటీలో ఈ రోజు రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులు తెలంగాణ రాష్ట్రంలో 20,000 మంది పైగా ఉన్నారని ప్రతి చిన్నారికి 20 రోజులకు ఒక యూనిట్ రక్తం జీవితాంతం అవసరం ఉంటుందని అలాంటి చిన్నారుల కోసం రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన కాపర్తి నాగరాజుకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు. తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఒక్కసారి రక్తదానం చేయడం వల్ల తలసేమియా వ్యాధి చిన్నారి ప్రాణాలను 20 రోజులపాటు కాపాడవచ్చు అన్నారు.

## మూడవ రోజుకు చేరిన కొండకల్ తాండ గిరిజనుల రిలే దీక్షలు

**శంకర్ పల్లి ఎమ్మార్వో ను వెంటనే సస్పెండ్ చేయాలి**

**మద్దతు తెలియజేసిన సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్**



చేవెళ్ల...జనవరి 13(వాయిస్ టుడే) శంకర్ పల్లి మండల పరిధిలోని కొండకల్ తాండ గ్రామంలో గిరిజనుల రిలే దీక్ష మూడవ రోజుకు చేరింది. ఈ దీక్షలకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ కొండకల్ తాండ లో గిరిజనుల భూములు కాజేయాలనీ చూస్తున్న అపర్ణ కంపెనీ, గ్రీన్ మార్క్ కంపెనీ యాజమాన్యాలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు కబ్జా కి గురవుతున్న స్థానిక ఎమ్మార్వో ఏం చేస్తున్నాడని, వెంటనే ఎమ్మార్వో ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కొండకల్ గ్రామానికి చెందిన విక్రం రెడ్డి గిరిజనుల నోట్లో మట్టి కొట్టాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎర్రజెండా చూస్తూ ఊరుకోదని, హెచ్చరించారు .రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండదండలతోటి ఇదంతా జరుగుతుంటే ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ గుడ్డు గుర్రానికి పళ్ళు తోముతుందా అని ఏద్దేవా చేసారు. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి గిరిజనులకు న్యాయం చేయాలనీ లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మరో లగచర్ల గా మారకుండా ప్రభుత్వం కబ్జాదారులపై చర్యలు తీసుకొని గిరిజనులకు న్యాయం చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో కొండకల్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాదుల సంఘం డైరీ ఆవిష్కరణ చేసిన అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి13: న్యాయవాదుల డైరీలు ఆవిష్కరణ చేసిన న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి మెటుపల్లి కోర్టు ఆవరణలో న్యాయవాదులకు సంబంధించిన 2025 సంవత్సరం డైరీలను ఆవిష్కరించినట్లు పుప్పాల లింబాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాంబాబు,జనరల్ సెక్రెటరీ వేణుగోపాల్,న్యాయవాదులు వెంకట నరసయ్య,ఓజ్జల శ్రీనివాస్, సుదర్శన్,దయాకర్ వర్మ, గంగారాజం,ఆనంద్ గౌడ్, వెంకటేశ్వర్లు,నర్సాగౌడ్,రాజేష్,శెట్టి రాజేశ్వర్ గౌడ్,కోటగిరి చైతన్య,మన్నె గంగాధర్ రఘు,వంశీ,వేణు,తదితరులు పాల్గొన్నారు..

## నేషనల్ ప్రీమియర్ అవార్డ్స్



కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 13: 2024-2005 కు సంబందించిన 6వ సీసన్ డాన్స్ పోటీలు తెలంగాణ సారస్వత పరిషత్ అధ్వర్యంలో 11 జనవరి 2025 నాడు హైదరాబాద్లో నిర్వహం -చడం జరిగింది. ఈ పోటీలలో కాకతీయనగర్ మౌంట్ కార్మెల్ కేరళ పాఠశాల తరుపున పాల్గొన్న గి. ఐశ్వర్య. 5వ తరగతి విద్యార్థిని నేషనల్ లెవల్ టాపర్ ఇన్ డాన్స్" అవార్డును సాధించినది. 8నది . R. ఐశ్వర్య, నేషనల్ లెవల్ టాపర్ గా సెలక్ట్ కావడంతో తల్లిదండ్రులు R. సుధాకర్, కృష్ణవేణి మరియు పాఠశాల ఉపాధ్యాయులు, బందుమిత్రులు అభినందనలు తెలిపారు.

## పౌర్ణమి సందర్భంగా పాత బస్టాండ్‌లో అన్నప్రసాద కార్యక్రమం

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 13: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంగణంలో శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ ఆలయం ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా 500 మందికి అన్న ప్రసాద వితరణను చేయడం జరిగింది. ప్రతి పౌర్ణమికి వంశ అభివృద్ధి కోసం,కుటుంబ సంక్షేమం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకున్న దాతలు 251 చెల్లించాలని నిర్వాహకులు ఎర్రం చంద్రశేఖర్ 9849601438 తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమంలో ఎర్రం చంద్రశేఖర్,సిద్ధంశెట్టి శ్రీనివాస్, గౌరిశెట్టి నాగేశ్వరరావు,దోమకొండ శ్రీనివాస్,మామిడి రాకేష్,పిప్పరి సంపత్ లు పాల్గొనడం జరిగింది.





## కివీ పబ్లిక్ స్కూల్ లో ముగ్గులు, కైట్ ఫెస్టివల్ పోటీలు

వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 13: వరంగల్ అండర్ రైల్వే గేట్ కరిమాబాద్ కివి పబ్లిక్ స్కూల్ నందు సంక్రాతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు మరియు కైట్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఆహ్లాదకరంగా ఉత్సాహంగా ఈ పోటీల లో పాల్గొని అద్భుతమైన రంగవల్లులు వేయడం జరిగింది. ఉత్తమ ముగ్గులు వేసిన విద్యార్థుల కు బహుమతులు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఇలాంటి చక్కని ముగ్గుల ను వేసి విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవడం అభినందనీయమని అన్నారు ప్రతి సంవత్సరం పాఠశాలలో ముగ్గుల పోటీలు మరియు కైట్ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసిరజని మరియు విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక బృందం మరియు జెసిఐ వరంగల్ కాకతీయ అధ్యక్షులు గుండం మహేందర్ ,కోశాధికారి వాసం,సోమేశ్వర పాల్గొన్నారు.



## మహిళా ఆర్థికాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం: బూత్కూరి వెంకటరెడ్డి.

కోదాడ, జనవరి13 (వాయిస్ టుడే ప్రతినిధి) మహిళల ఆర్థికాభివృద్దే తెలంగాణ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని గ్రామాల్లో మహిళలకు రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల ఆదేశానుసారం సోమవారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నడిగూడెం మండలానికి సంబంధించిన మహిళలకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీలను అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్, రామిని విజయవర్ధన్ రెడ్డి, గోపాలదాసు గోవిందు, పోలంపల్లి వీరయ్య,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు..

## నూతన బోర్‌ను ప్రారంభించిన మున్సిపల్



## చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 13: ఈరోజు కామారెడ్డి పట్టణంలోని 24వ, వార్డులో నీటి సమస్య ఉంది అని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ గారి సహకారంతో స్పందించి బోర్ వేయించడం జరిగింది సమస్య తీర్చడానికి మున్సిపల్ చైర్మన్ కొబ్బరి కాయ కొట్టి బోర్ ప్రారంభించడం జరిగింది.అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ... చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని పరిసరాలు నీటిగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్య క్రమంలోని,వార్డు కౌన్సిలర్, ఇల్లందుల లతా వేణు, కాలనీవాసులు, పాల్గొన్నారు.



## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాదులో క్యాలెండర్ ఆవిష్కరణ

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 13: ఆర్జెడి సంఘం ( TGLA 35బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాదులో క్యాలెండర్ ఆవిష్కరణ9 ) ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాదులో క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. దీనికి జిల్లా అధ్యక్షులు నీలం నర్సింలు గారు పాల్గొన్నారు .అలాగే ప్రధాన కార్యదర్శి రమేష్ రావు , వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం రమేష్ , రాష్ట్ర నాయకులు యాద గౌడ్ ,అలాగే అసోసియేట్ ప్రెసిడెంట్ పి.సాయిలు పాల్గొన్నారు. ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూషన్ సెంటర్ను కామారెడ్డిలో ఏర్పాటు చేయాలని మహేష్ కుమార్ గౌడ్ గారిని కోరడం జరిగింది . దీనికి సానుకూలంగా స్పందించడం జరిగింది. అలాగే కామారెడ్డి లో నూతనంగా ఏర్పాటు అయిన జూనియర్ కళాశాలలో బిబిపేట్, నాగిరెడ్డిపేట్, నిజాంసాగర్, బీర్కూర్ కళాశాలలో రెగ్యులర్ అధ్యాపక పోస్టులను మంజూరు చేయాలని అడగడం జరిగింది. దీనికి కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది.

# పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ధి చేకూర్చాలి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క మల్లు**

**4 పథకాలకు దాదాపు 45 వేల కోట్లకు పైగా ఖర్చు**

**ప్రతి గ్రామంలో లబ్ధిదారుల వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి**

**రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై సమీక్ష చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు**




ఖమ్మం, జనవరి -13 ( వాయిస్ టుడే ): పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ధి చేకూర్చాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై ఖమ్మం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి. పాటిల్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం, మెస్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీల పెంపు, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వంటి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నా మని, రైతులకు ఇచ్చిన మాట మేరకు 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామని, సన్న రకం ధాన్యం క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అందించామని అన్నారు.

ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి 4 కొత్త పథకాలను గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయాలని నిర్ణయించి, ఈ పథకాలకు ప్రభుత్వం దాదాపు 45 వేల కోట్లకు పైగా ఖర్చు చేయబోతుందని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు 22 వేల 500 కోట్లు, రైతు భరోసా 18 వేల కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ కోసం అదనంగా ఖర్చు చేయాల్సి ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీ మేర కట్టుబడి అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి పథకంపై సంపూర్ణంగా చర్చించి మార్గదర్శకాలు జారీ చేశామని అన్నారు. రైతు భరోసాకు సంబంధించి వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, ఉపాధి హామీ జాబ్ కార్డ్ ఉండి భూమి లేని వ్యవసాయ కుటుంబాలు 20 రోజులు ఉపాధి హామీ పని చేసినట్లయితే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు అవుతుందని అన్నారు.

ప్రతి పథకానికి లబ్దిదారులను గ్రామ సభ పెట్టి పారదర్శకంగా ఎంపిక చేయాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీల సభ్యులను భాగస్వామ్యం చేయాలని, ప్రతి గ్రామ సభలో కార్యక్రమం పెట్టి ప్రభుత్వ లక్ష్యాలు తెలియజేయాలని అన్నారు. జిల్లా మంత్రి చే జాబితా ఆమోదింపచేసుకొని మంజూరు ప్రొసిడింగ్స్ అందజేయాలని అన్నారు. ఎంత మంది రైతులకు ఎంత రుణమాఫీ జరిగింది, ఎంత మంది రైతు భరోసా వస్తుంది, బోనస్ వచ్చిన రైతుల వివరాలు తెలియజేస్తు గ్రామాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా ఇంఛార్జి, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పలు గ్యారెంటీ పథకాలను అమలు చేశామని అన్నారు. పేద ప్రజలకు అత్యంత చేరువయ్యే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలను జనవరి 26 నుంచి అమలు చేయబోతున్నామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు చేరడం ఎంత ముఖ్యమో, అనర్హులకు అందకుండా వృధా కాకుండా చూడడం కూడా చాలా కీలకమని మంత్రి తెలిపారు. భూసేకరణ జరిగిన భూములు, రాళ్లు, రప్పలు ఉన్న భూములు కాకుండా వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని అన్నారు. గత పాలకుల హయాంలో రేషన్ కార్డులు అందలేదని, అర్హులందరికీ ప్రస్తుతం రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి దేశంలో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 10 రోజులు అధికారులు కష్టపడి గ్రామాలలో తిరిగి అర్హులను ఎంపిక చేయాలని, ఎక్కడ ఎటువంటి పొరపాటు జరగకుండా పకడ్బందీగా కార్యక్రమాల అమలు కావాలని అన్నారు.

రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రాంతంలో భారీగా నిధులు ఖర్చు చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, ఈ అంశాన్ని ప్రజల దృష్టికి అధికారులు ప్రజాప్రతినిధులు తీసుకుని వెళ్లాలని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి 12 వేలు అందిస్తామని, మన్మోహన్ సింగ్ నాయకత్వంలో ఆహారభద్రత చట్టాన్ని దేశంలో ప్రవేశ పెట్టామని, నూతన రేషన్ కార్డుల జారీ, కార్డులలో నూతన సభ్యుల నమోదు వివరాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ అంశంలో అధికారులు మానవీయ దృక్పథంతో పని చేయాలని, ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా ఇస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం సన్న బియ్యం మీద 11 నుంచి 12 వేల కోట్ల ఖర్చు చేయబోతున్నా మని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 3500 ఇండ్లు చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇండ్లు మొదటి విడతలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, అధికారులు అప్రమత్తంగా ఉంటూ వ్యవసాయ యోగ్యం కాని భూములకు ఎక్కడా పెట్టుబడి సహాయం చేరవద్దని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి అర్హుడికి సహాయం అందేలా చూడాలని అన్నారు. లేఔట్, నాలా, భూ సేకరణ, పరిశ్రమల, మైనింగ్ భూముల సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, గ్రామ శాటిలైట్ మ్యాప్ వాడుతూ పారదర్శకంగా అర్హుల ఎంపిక ఉండాలని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు పంట వేసినా, వేయక పోయినా రైతు భరోసా అందుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహయం అందిస్తామని అన్నారు. 20 రోజులు ఉపాధి హామీ పని చేసి, గుంట భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలను గుర్తించి ఈ పథకం అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవ సందర్భంగా 4 పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని, దీనికి సంబంధించిన విధి విధానాలను క్యాబినెట్ ఆమోదించిందని అన్నారు. ప్రభుత్వ ఆలోచనలు అధికారులు పక్కాగా అమలు చేయాలని, ఎక్కడ ఎటువంటి తప్పు జరుగడానికి వీలు లేదని అన్నారు. 4 కార్యక్రమాలకు సంబందించి గ్రామ సభలు నిర్వహించి అర్హుల ఎంపిక పారదర్శకంగా చేయాలని అన్నారు. ప్రతి గ్రామ సభలో ఈ పథకాలు నిరంతర ప్రక్రియ అని చెప్పాలని అన్నారు. ఈ 4 పథకాలకు సంబంధించిన గైడ్ లైన్స్ పై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలని అన్నారు.

గిరిజన ప్రాంతాల్లో పేదలకు కులమతాలకు అతీతంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రస్తుతం 4 లక్షల 50 వేల ఇండ్లు ఇస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను విజయవంతంగా అమలు చేసేందుకు డేటా చాలా కీలకమని, అధికారులు వివరాలు సరిగ్గా నమోదు చేస్తేనే ఈ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని, అధికారులు జాగ్రత్తగా పని చేయాలని అన్నారు.

ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభిస్తుందని అన్నారు. ఈ పథకాల అమలు సంబంధించి ప్రజలకు ఉన్న సమస్యల పరిష్కారానికి ఫిర్యాదు వ్యవస్థను కూడా జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

జనవరి 24 నాటికి రైతు భరోసా లబ్దిదారుల సంబంధించి తుది జాబితా సిద్ధం చేయాలని, ప్రతి గ్రామంలో వ్యవసాయ యోగ్యమైన భూముల గుర్తించి గ్రామ సభ ద్వారా లబ్దిదారుల ఎంపిక చేయాలని అన్నారు. 2023-24 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి సంవత్సరానికి రెండు విడతలలో 6 వేల చొప్పున మొత్తం 12 వేలు సహాయం అందించనున్నట్లు, గ్రామ సభ ద్వారా లబ్ధిదారుల తుది జాబితా రూపొందించి, జనవరి 24 నాటికి ప్రభుత్వానికి నివేదిక అందించాలని అన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా వచ్చిన వివరాల ప్రకారం రేషన్ కార్డు లేని కుటుంబాల సర్వే చేసి అర్హులను గుర్తించాలని అన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో, పట్టణాలలో మున్సిపల్ కమీషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని, గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాన్ని ఆమోదింప చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే సూపర్ చెక్ కార్యక్రమం జనవరి 16 నుంచి జనవరి 19 లోపు పూర్తి చేసి జాబితా గ్రామంలో ప్రదర్శించాలని, జనవరి 20 లోపు అభ్యంతరాల స్వీకటించి, తుది జాబితా ప్రచురించాలని అన్నారు. గ్రామ/ వార్డు సభలను జనవరి 24 లోపు నిర్వహించి ప్రాథమిక క్రమంలో వ్యక్తిగత మంజూరు ఉత్తర్వులు జనవరి 26 నుంచి జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, రైతులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో అధికారులు పని చేయాలని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరానికి 12 వేల ఆర్థిక సహాయం అందాలని అన్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములు, రియల్ ఎస్టేట్, లే ఔట్ గా మారిన భూములు, మైనింగ్, పరిశ్రమల క్రింద భూములు, వివిధ ప్రాజెక్టుల క్రింద భూ సేకరణ చేసిన భూములను మినహాయించా లని అన్నారు. అనర్హులకు ప్రభుత్వ సహాయం చేరకుండా సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని అన్నారు.

రేషన్ కార్డులు అర్హులకు మాత్రమే జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డుల కోసం కొత్తగా దరఖాస్తులు అవసరం లేదని, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రకారం రేషన్ కార్డు లేని అర్హులైన కుటుంబాల వివరాలు మండలాలు, గ్రామాల వారీగా మనకు చేరాయని, వాటిని సర్వే చేస్తూ రేషన్ కార్డు జారీ కోసం ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హుల ఎంపిక పారదర్శకంగా గ్రామసభ ద్వారా చేపట్టాలని అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మొదటి దశలో అత్యంత నిరుపేదలను ఎంపిక చేసి లాటరీ పద్ధతిలో వాళ్లకు ఇండ్ల కేటాయింపు చేయాలని సూచించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించడం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు.

గతంలో సింగరేణి ప్రాంతాల్లో, గిరిజన ఏరియాలలో కూడా ఇందిరమ్మ ఇండ్ల గత పద్ధతిలో మంజూరు చేయాలని అన్నారు. 40 ఏళ్ళ క్రితం అందించిన కాలనీలు ప్రస్తుతం కూలిపోయే స్థితిలో ఉన్నాయని, వారికి ప్రాధాన్యత కల్పిస్తూ ఇండ్లు మంజూరుకు అవకాశం కల్పించాలని అన్నారు. సింగరేణి క్రింద తక్కువ ఫించన్ వచ్చే వారికి కూడా రేషన్ కార్డులు జారీ చేయాలని కోరారు. ఆహార భద్రత కార్డుల ద్వారా గతం లో మాదిరి పప్పు, ఉప్పు, నూనె వంటి సరుకులు బియ్యంతో పాటు సరఫరా చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా గుడిసెలు వేసుకున్న ప్రజలకు స్థలానికి సర్టిఫికెట్ అందించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేలా చూడాలని కోరారు. ఒక గుంట, రెండు గుంటల భూమి ఉన్న కుటుంబాలకు కూడా కూలీలుగా గుర్తించి వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కల్పించాలని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గతంలో ఇందిరమ్మ ఇళ్లు క్రింద లక్ష రూపాయల సహాయం అందించామని, గతంలో మంజూరు చేసి పూర్తి కాని ఇండ్లను ప్రాధాన్యత తీసుకుని ముందు పూర్తి చేయాలని అన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేయాలని, బియ్యంతో పాటు ఇతర ఆహార పదార్థాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

అశ్వరావు పేట ఎమ్మెల్యే ఆదినారాయణ మాట్లాడుతూ, 4 అద్భుతమైన కార్యక్రమాలకు అమలుకు నేడు సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమాల అమలుకు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి, రాష్ట్ర క్యాబినెట్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏజేన్సీ ప్రాంతంలో పట్టా లేని భూములకు రైతు భరోసా అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం రేషన్ కార్డు ప్రామాణికంగా ఉంటుందో లేదో స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, పట్టాలు లేకుండా సాగు చేస్తున్న రైతులకు రైతు భరోసా, రైతు వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు . గతంలో గిరిజన, ఇతరులకు కూడా ఇండ్లు మంజూరు చేసామని అదేవిధంగా ప్రస్తుతం కూడా అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఐ.టి.డి.ఏ. పి.ఓ.బి. రాహుల్, ఖమ్మం సీపీ సునీల్ దత్, కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, ఉమ్మడి జిల్లాల ప్రజాప్రతినిధులు, ఉమ్మడి జిల్లాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగం పై మోడీ నిరంకుశ విధానాలు నశించాలి



ఖమ్మం, జనవరి 13 ( వాయిస్ టుడే ): నూతన జాతీయం వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ %ూ×ఖఖూ% ఆధ్వర్యంలో విజ్ఞాన కేంద్రం ఖమ్మం దగ్గర 35పేజీల ముసాయిదా బిల్లు ప్రతులను ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటే శ్వర్లు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2014-2018 రెండు విడతలుగా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతులకు స్వామినాథన్ సిఫారసులను అమలు చేసి దేశవ్యాపితంగా బలోపేతం చేయుటకై రైతులు వ్యవసాయ పంటలకు పెట్టిన పెట్టుబడి పై అదనంగా 50% కలిపి ధర నిర్ణయించి 2022 నాటికి దేశ రైతన్న అనాటి ఆదాయాన్ని రెండింతలు చేస్తామని ప్రకటించారు. అనతి కాలంలోనే రైతు వ్యతిరేక కార్పొరేట్ వ్యవసాయ చట్టాలు తీసుకురావడం జరిగిందని ఆ చట్టాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా 500 రైతు సంఘాలు ఒక వేదికను ఏర్పాటు చేసుకొని సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం ఏర్పాటు చేసుకొని ఢిల్లీ నలుమూలలలో 13 నెలల పాటు పెద్ద ఎత్తున రైతు ఉద్యమం నిర్వహించిన దేశ రాష్ట్ర రాజధాని ఢిల్లీని రైతు సంఘం చేయడం జరిగిందని, దీనికి తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ రక్తం గావడానికి క్షమాపన చెప్తూ ప్రతి వ్యతిరేక నల్ల చట్టం వెనక్కు తీసుకోవడం జరిగిందని అన్నారు .ఈసంవత్సరం మళ్ళీ అవే పాత చట్టాలను రూపం మార్చి అమలు చేయడం కోసం నూతన జాతీయ మార్కెట్ విధానాన్ని తీసుకురావడం కోసం ముసాయిదా బిల్లును ప్రవేశ పెట్టడం దాంట్లో భాగమేనని అన్నారు. ఈ ముసాయిదా బిల్లును ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ ఐ యూ కె ఎస్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు మారుతి మల్లయ్య, తిమ్మిరి హనుమంతరావు,వీర్ల వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం కొరకు యాదవులు ఐక్యతతో పోరాడాలి

ఖమ్మం, జనవరి 13 ( వాయిస్ టుడే ): యాదవుల సమస్యల పరిష్కారం కోసం గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిన ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో మళ్లీ ఐక్యతతో మన హక్కులను సాధించుకోవడానికి పార్టీలకతీతంగా , వర్గాలు రాజకీయాలకతీతంగా పోరాట కార్యక్రమాలు నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందని అఖిల భారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ , జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య పిలుపునిచ్చారు . సోమవారం రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఖమ్మం జిల్లాఅఖిలభారత యాదవ మహాసభ క్యాలెండర్ ను ఆవిష్కరించి యాదవుల సమస్యలపై భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించుకున్నారు . ఈ చర్చలో గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి ముఖ్యమంత్రి గొర్రెల పెంపకం దారుల సంఘాలను స్వయం సహాయక సంఘాలుగా మార్చాలని చేసిన ప్రయత్నాన్ని అడ్డుకొని , సమస్యల పరిష్కారం కోసం 2002 ఫిబ్రవరి 4న ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని , కార్యక్రమం లో అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారని , ఖమ్మం జిల్లా ను ఆదర్శంగా తీసుకుని ఇతర జిల్లాలో ఉద్యమం చేయడం వలన ప్రభుత్వం దిగి వచ్చిందని , దాని ఫలితంగా 2006లో ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు . అదే తరహాలో ఈనాటి ప్రభుత్వం చట్టసభలలో గాని , నామినేటెడ్ పదవుల్లో గాని ఎక్కడ యాదవులకు ప్రాధాన్యం ఇవ్వలేదని అన్నారు . గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యాదవుల పెద్ద ఎత్తున ఈనాటి ప్రభుత్వానికి మద్దతు తెలిపారని కానీ ప్రభుత్వం అవసరానికి వాడుకుని విడిచిపెట్టినట్లుగా ఉందని పలువురు వక్తలు విమర్శించారు . తెలంగాణలోని యాదవుల సమస్యల పరిష్కారం కోసం మళ్లీ ఖమ్మం జిల్లా నుండి ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు . స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే నియోజకవర్గాల వారీగా , మండలాల వారీగా త్వరలో కార్యాచరణ ఏర్పాటు చేసుకొని ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని కోరారు . మన జిల్లాలో ఉన్న మంత్రులు ముగ్గురిని కలిసి మన సమస్యల్ని చెప్పి కలెక్టర్ మరియు ఇతర అధికారులకు మెమోరాండములు ఇవ్వాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు .

# గోదాదేవి శ్రీ రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం



ఖమ్మం, జనవరి 13 ( వాయిస్ టుడే ): స్వయంభు శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మకర సంక్రాంతి ముందు వచ్చే భోగి పండగ రోజున గోదాదేవి శ్రీ రంగనాథ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది . ఈ కళ్యాణ మహోత్సవాన్ని దేవస్థాన ప్రధాన అర్చకులు నరికినాధుని రామాచార్యులు సిద్దు అయ్యగారు నిర్వహించారు . దేవస్థాన అధ్యక్షులు బొల్లి కొమరయ్య , ప్రధాన కార్యదర్శి పురం తిరుపతయ్య , కోశాధికారి మల్సూర్ నాయక్ , పల్లెబోయిన చంద్రయ్య , దండా జ్యోతి రెడ్డి , అల్లిక అంజయ్య , మేకల వీరన్న , బెల్లి కొండలరావు , గుగులోతు మణికంఠ , అల్లిక వీరబాబు , పల్లపు సత్యం , అయితనబోయిన వెంకటేశ్వర్లు , అంకం రమేష్ , ఆకుల వెంకటేశ్వర్లు మరియు భక్తులు పాల్గొన్నారు .

# యుద్ధ ప్రాతిపదికన సాగునీటి సరఫరా పనులు చేపట్టాం

**ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయాలి**

**మంచుకొండ ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు**




ఖమ్మం, జనవరి -13 ( వాయిస్ టుడే): ఆయకట్టుకు సత్వరమే సాగునీరు సరఫరా చేసే పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ చేపట్టామని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలంలో రూ. 66.33 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న మంచుకొండ చిన్న నీటి ఎత్తిపోతల పథకం ఆన్ లెఫ్ట్ బ్యాంక్ ఆఫ్ ఎన్.ఎస్. ఎల్.బి.సి. నిర్మాణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం కింద 54 కోట్లతో 2400 పైగా ఎకరాల ఆయకట్టు సాగు నీరు అందుతుందని అన్నారు. మంచుకొండ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందుకో బోతున్న రైతులకు డిప్యూటీ సీఎం శుభాకాంక్షలు తెలిపారు.

గత పాలకులు చేయలేని పనులను సంవత్సర కాలంలోనే ఇందిరమ్మ రాజ్యంలో మనం అమలు చేశామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 21 వేల కోట్ల రుణ మాఫీ అమలు చేశామని అన్నారు. జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ వంటి మరో 4 కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. మనం చేపట్టే పనులను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో వ్యవసాయం ప్రాధాన్యంగా ఉందని, ఇక్కడ వ్యవసా యదారిత పరిశ్రమల ఏర్పాటుకు మనమంతా ప్రణాళిక ప్రకారం పని చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు.కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ, 2500 ఎకరాలకు సాగు నీటి సరఫరా చేసేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం 66 కోట్లతో చేపట్టిందని అన్నారు. సాగునీటి వసతి లేని పొలాలకు అపర భగీరథుడై మంత్రి తుమ్మల ప్రత్యేక కృషితో మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయించారని అన్నారు.

ఖమ్మం, నల్గొండ జిల్లాలో ప్రతి ఎకరానికి సాగునీటి సరఫరా చేసేందుకు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, దానికి అనుగుణంగా నిధులు మంజూరు చేసే ఆర్థిక శాఖ మంత్రి మన దగ్గర ఉండటం మన అదృష్టమని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మంచుకొండ ఎత్తిపోతల పథకం చాలా మంచి పథకమని, 54 కోట్ల ఖర్చుతో 27 చెరువుల క్రింద 2400 ఎకరాల ఆయకట్టు రావడం చాలా సంతోషకరమని అన్నారు. రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించే పనులకు ప్రాధాన్యత కల్పించామని అన్నారు.

నేడు ఖమ్మం జిల్లా నాయకులు రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని, ముఖ్యమైన శాఖలు ఆర్థిక, వ్యవసాయ, రెవెన్యూ, హౌసింగ్ శాఖ లు మొత్తం ఖమ్మం జిల్లాకు ఉన్నాయని అన్నారు. డిసెంబర్ నెలలో ప్రభుత్వ బాధ్యతలు చేపట్టి ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పని చేస్తున్నామని అన్నారు. గత పాలకులు కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సీతారామ, మొదలగు భారీ ప్రాజెక్టుల క్రింద 1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టు మాత్రమే సాధించారని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి 8500 కోట్లు ఖర్చు చేసిన ఒక్క ఎకరం ఆయకట్టు సాగులోకి రాలేదని అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడంతో పాటు కొత్త పనులను చేపట్టి ప్రతి ఎకరానికి సాగునీరు సరఫరా చేసే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. వానాకాలంలో ఎన్నడూ లేని విధంగా మన దగ్గర 66.6 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నులలో పండిందని అన్నారు.

భారీ స్థాయిలో పండిన పంటను మద్దతు ధరపై పూర్తి స్థాయిలో కొనుగోలు చేశామని, సన్న రకం ధాన్యానికి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేశామని అన్నారు. రాబోయే 4 సంవత్సరాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాగునీటి పనులు పూర్తి చేస్తామని, ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించే సీతా రామ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రాజెక్టులను పూర్తి చేసి కాల్వల ద్వారా రైతులకు సాగు నీరు అందించే బృహత్తర బాధ్యతను సాగు నీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీసుకున్నారని అన్నారు. రాబోయే వానాకాలం నాటికి పనులు పూర్తి చేసి సాగునీటి సరఫరా చేసే అవకాశం ఉన్న పనులకు ప్రాధాన్యత క్రమంలో భూ సేకరణ చేయాలని, పనులు చేపట్టి బిల్లుల చెల్లింపు చేయాలని మంత్రి తుమ్మల తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా లిఫ్ట్ కెనాల్ తవ్వితే వైరాకు నీళ్ళు వస్తాయని, లక్షన్నర ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు అవకాశం ఉంటుందని ప్రతిపాదిస్తే వెంటనే కాల్వ పనులకు నిధులు మంజూరు చేశారని మంత్రి తుమ్మల తెలిపారు. రాబోయే వానా కాలం పంట సీజన్ నుంచి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని అన్నారు. జులూరుపాడు టన్నెల్ పూర్తి చేస్తే ఖమ్మం జిల్లాలో 10 నియోజకవర్గాలకు గోదావరి జలాలు వస్తాయని అన్నారు. మున్నేరు నదికు వరద వచ్చినప్పుడు లింక్ కేనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ నింపే ప్రతిపాదనలు ఉత్తమ్, భట్టి విక్రమార్క వద్ద ఉన్నాయని, వాటిని వెంటనే మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు. కరువు వచ్చినా కూడా ఖమ్మం జిల్లా పచ్చదనంగా ఉండేందుకు సీతా రామ ఎత్తిపోతల పథకం పూర్తి కావాలని, తనను ఏ పార్టీ పిలిచినా కూడా ప్రాజెక్టు కోసం మాత్రమే మాట్లాడానని అన్నారు. భారీ మెజార్టీ లతో ప్రజలు తమను గెలిపించు కున్నందుకు ఖమ్మంలో సీతారామ పూర్తి కావాలని, భద్రాద్రి దేవాలయానికి రైల్వే రావాలని, కొత్తగూడెంలో విమానాశ్రయం, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, జాతీయ రహదారి పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల చేత శభాష్ అనిపించు కుంటామని అన్నారు. సాగునీటి సరఫరా కోసం ప్రతిపాదనలు చేయగానే మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని, రాజీవ్ లిఫ్ట్ కెనాల్ మంజూరు చేసినందుకు సీఎం సంబంధిత మంత్రులకు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.

సత్తుపల్లి ట్రంక్ పూర్తి చేయగలిగితే ఈ సంవత్సరం లక్షన్నర ఎకరాల ఆయకట్టు ఆగస్టు 15 లోగా సాగులోకి వస్తుందని, దీనికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం నాగార్జున సాగర్ రెండవ పంట నీళ్లు విడుదల కాకముందే ఉగాది నాటికి పూర్తి చేయించి ఉత్తమ్ కుమార్ రెడ్డి చే ప్రారంభించేలా చేస్తానని అన్నారు. 20 సంవత్సరాలుగా మంత్రిగా తన జీవితంలో ఖమ్మం జిల్లాలోని ప్రతి మండలానికి ఏదో ఒక ప్రాజెక్టు క్రింద సాగు నీరు సరఫరా చేసామని, రఘునాథ పాలెం మండలం కోసం బుగ్గ వాగు ప్రాజెక్టు చేపట్టినప్పటికీ అనివార్య కారణాల వల్ల పూర్తి కాలేదని, ఇక్కడ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించేందుకు ప్రతిపాదించిన మంచుకొండ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, మార్పు కావాలని ప్రజలు భావించి ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత పాలకులు విచ్చిన్నం చేసినప్పటికీ, గత సంవత్సర కాలంగా ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ కొన్ని హామీలను నెరవేర్చామని, రెండవ సంవత్సరంలో ప్రజల అభీష్టం మేరకు నూతన రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు సాగునీటి సరఫరా చేసే ప్రాజెక్టులపై గత పాలకులకు పట్టులేదని, ఇందిరమ్మ రాజ్యంలో రఘునాథపాలెం మండల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామని, అందులో భాగంగా ఇక్కడి పొలాలకు సాగు నీటి సరఫరా కోసం మంచుకొండ ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టు ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, 4 చక్కని పథకాలను ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేయబోతుందని, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆలోచన మేరకు ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం మండలాల్లో సాగు నీరు సరఫరా అవుతుందని అన్నారు. కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ మాట్లాడుతూ,. తుమ్మల నాగేశ్వరరావు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సాగు నీటి సరఫరా చేసేందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో మంచుకోండ ఎత్తిపోతల పథకం చేపట్టారని అన్నారు. ప్రజల ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేసిందని, త్వరలోనే రైతు భరోసా , రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు అమలు చేయబోతుందని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం సీపీ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మంలో టిబెటియన్ ఉన్ని దుస్తులు

ఖమ్మం. జనవరి 13 ( వాయిస్ టుడే ): ఖమ్మం జిల్లా కేంద్రంలో టిబెటియన్ వాసుల ఉన్ని దుస్తులు.. వివిధ ఆకర్షణీయమైన ఉన్ని దుస్తులు.. ఖమ్మం జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయి..ఓవైపు చలి తీవ్రత విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ప్రజలు వెచ్చని దుస్తులు ధరిస్తూ.. చలి నుంచి కాపాడుకునేందుకు ప్రయత్నిస్తారు.. కాగా ప్రజలు ఉన్ని దుస్తుల కొనుగోళ్ల అంశంలో కాస్త సుముఖత చూపడం లేదని టిబేటిఎన్ వాసులు వాపోతున్నారు. ఉన్ని దుస్తులు ఆకర్షణీయమైన, నాణ్యత కలిగిన ఉన్ని దుస్తులు ఖమ్మం నగరంలో అందుబాటులోకి ప్రతి ఏడాది టిబెటియన్ వాసులు ఇక్కడికి విచ్చేసి అదీ తక్కువ ధరలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు విక్రయించేందుకు వస్తున్నారు. అక్టోబర్ 15 తేదీ నుంచి జనవరి నెల చివరి వరకు టిబేటీయన్ వాసులు 6 కుటుంబాలు ఇక్కడికి విచ్చేసి ఉన్ని దుస్తులను విక్రయించి తిరిగి వారి ప్రాంతాలకు పయనం అవుతున్నారు. అయితే టిబేటియన్ వాసులు ఈ వున్ని దుస్తుల విక్రయాల అంశంలో రోడ్డు చె%శీ%తన లేకుండా లోపలికి ఉండడం వల్ల తమ విక్రయాలు, వ్యాపారాలు మందకొడిగా సాగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## జిల్లా అవోపా నూతన పాలక వర్గం

కరీంనగర్ జనవరి 12(వాయిస్ టుడే)కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ 2024-2026 సం . కాలానికి గాను సోమవారము స్థానిక కృష్ణ నగర్ లోని అవోపా భవన్ లో రాష్ట్ర అవోపా అడ్వైజర్ గంజి స్వరాజ్ బాబు, జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం లు నూతన కార్యవర్గ సభ్యులను నియామక పత్రాలు అందజేశారు. ప్రధాన కార్యదర్శి ఈశ్వర ప్రసాద్, కోశాధికారి కట్కూరి సుధాకర్, ఉపాధ్యక్షులు ఆరుగురు నియమిస్తూ వీరితో పాటు వివిధ కార్యవర్గ సభ్యులను నియమాక పత్రాలు అందజేశారు. ఈనెల 26 న నూతన కార్యవర్గం సభ్యులచే ప్రమాణ స్వీకారం మహోత్సవం ఏర్పాటు చేస్తున్నట్లు, జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం తెలిపారు.




## వాల్మీకి నందిని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కరీంనగర్ జనవరి 12(వాయిస్ టుడే)కరీంనగర్ లోని వాల్మీకి నందిని హై స్కూల్ 2004-2005 సంవత్సరపు పూర్వ విద్యార్థులు సమ్మేళనం కొత్తపల్లిలో గల రాణిపురంలోని ఆర్యన్ రిసార్ట్ లో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాల్మీకి నందిని స్కూల్ కరస్పాండెంట్ యాదగిరి శేఖర్ రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి తన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు 2004 మరియు 2005 సంవత్సరపు పూర్వ విద్యార్థులు రెండు దశాబ్ద కాలాల తర్వాత కలవడం తనకు ఎంతో సంతోషం అనిపించిందని అన్నారు పదవ తరగతి అనేది ఎన్నో అనుబంధాలు అనుభూతులను పంచుకునేందుకు రెండు దశాబ్దాల తర్వాత ఏర్పాటు చేసుకున్న ఈ సమావేశం ఒక వారధిగా నిలిచి తమ మంచి చెడ్డలను అందరూ పాలుపంచుకోవాలని అన్నారు తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుది అని ఈ ముగ్గురిని ఎప్పుడు మర్చిపోవద్దని వారు లేకపోతే సమాజానికి మన విలువ ఏంటో మనమంటే ఏంటో తెలియదని ఎల్లవేళలా గుర్తించుకొని వాళ్లను గౌరవించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు 80 మంది మరియు టీచర్లు పాల్గొన్నారు.

## ఘనంగా గోదా రంగనాయకుల కళ్యాణోత్సవం

తొర్రూరు, జనవరి 13 వాయిస్ టుడే: తొర్రూరు గ్రామ ఇలవేల్పు వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవం వైభవగా పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారంగా ఆలయ అర్చకులు అలహరి శ్యాంసుందర్ నిర్వహించారు. దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వామివారికి పాదప్రక్షాలనం కన్యాదానం జిలకర బెల్లం మాంగల్య ధారణ తలంబ్రాలతో వేదమంత్రోచ్చారణతో స్వామివారి కళ్యాణం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి పుర ప్రముఖులు, తొర్రూరు మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఓలేటి లక్ష్మణాచార్యులు, రాము రాజేష్ , ఓలేటి శేషాచార్యులు, కృష్ణమాచార్యులు , ఫణీంద్ర తదితరులు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.





## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం: దాస్యం

**పార్టీ బీమా చెక్కును కార్యకర్త కుటుంబానికి అందజేత**

హనుమకొండ, వాయిస్ టుడే: కార్యకర్తలను, వారి కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హసన్‌పర్తి మండలం బైరాన్‌పల్లికి చెందిన ములకలపల్లి మాజీ ఎంపీటీసీ కుమారస్వామి ఇటీవల మరణించగా పార్టీ సభ్యత్వ బీమా రెండు లక్షల రూపాయల చెక్కును సోమవారం వినయ్ భాస్కర్ మరణించిన మాజీ ఎంపీటీసీ కుమారస్వామి భార్య సవితకు అందజేశారు. క సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. పార్టీకి బలం కార్యకర్తలే అని, పార్టీని కష్టకాలంలో అంటిపెట్టుకొని ఉన్న వారికి మంచి రోజులు వస్తాయని అన్నారు. పార్టీ కార్యకర్తల కష్టసుఖాలు తెలిసే ప్రమాద బీమా సౌకర్యాన్ని ఉచితంగా కల్పించిందని వివరించారు.





## కార్మికుల పక్షపాతి నవ తెలంగాణ

**సంచనాల కథనాలకు దిక్సూచి నవతెలంగాణ**

**2025 క్యాలెండర్లను ఆవిష్కరించిన తొర్రూర్ మార్కెట్ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి**

వాయిస్ టుడే– తొర్రూర్ జనవరి 13: పేద ప్రజల పక్షాన నిలబడి కార్మికుల ... వారి గొంతుకగా నవతెలంగాణ పత్రిక నిలుస్తున్నదని తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి అన్నారు.నవతెలంగాణ 2025 నూతన సంవత్సర క్యాలెండర్లను సోమవారం డివిజన్ కేంద్రంలో పత్రికా జర్నలిస్ట్ చీకటి వీరన్న గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కమ్యూనిస్టు సిద్ధాంతాలకు అనుగుణంగా కార్మికుల కోసం నవతెలంగాణ దినపత్రిక సమాజంలోని అన్యాయాలు, అక్రమాలను, అణచివేతలను ఎదురీదిందని తెలిపారు. ప్రజా గొంతుకగా దశాబ్ద కాలం నుంచి పత్రిక ప్రస్థానం కొనసాగుతుందని గుర్తు చేశారు. దోపిడిని, అవినీతిని బహిర్గతం చేసి ధైర్యాన్ని నూరిపోసి, పాలకులపై తిరగబడే విధంగా పత్రికా ప్రజలను సమాయత్తం చేసిందన్నారు. తెలుగు ప్రజలను ప్రభావితం చేసిన పత్రికల్లో నవ తెలంగాణ సుస్థిర స్థానం ఉందన్నారు.

అక్రమ దందాలు, భూ కబ్జాలపై , యువతను పెడదోవ పట్టిస్తున్న మత్తు పదార్థాలపై వేరవకుండా కథనాలు అందించిన చరిత్ర ఈ పత్రికకు ఉందన్నారు. రాజకీయ, సామాజిక, వ్యాపార, క్రీడా, సాంస్కృతిక, ఆరోగ్యం, మహిళా సంబంధిత అంశాలపై వాస్తవిక కథనాలు అందించి పాటకుల మన్ననలు పొందుతున్నదని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విధివిధానాలు ఎప్పటికప్పుడు తాజాగా అందిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రిక పని చేస్తుందన్నారు. అనంతరం కాంగ్రెస్ యువ నాయకుడు తూణం శ్రావణ్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో ఆవిష్కరించారు. తదనతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై జి ఉపేందర్ నవ తెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఆనంతరం విరు మాట్లాడుతూ నవతెలంగాణ పత్రిక మునుముందు పత్రికా రంగంలో మొదటి స్థానంలో నిలువాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్ గౌడ్, జర్నలిస్టులు లకావత్ యాదగిరి నాయక్, మెరుగు రమేష్ గౌడ్, నిమ్మల రవి గౌడ్, పల్లె దయాకర్ గౌడ్, కాశమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలకు అండగా నిలబడాలి: ఏసిపి నాగయ్య

**నేటి యువత క్రీడల వైపు దారి మరల్చాలి**

హనుమకొండ, వాయిస్ టుడే: నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ క్రీడలకు అండగా నిలబడాలని ఏసీపి నాగయ్య కోరారు. వరంగల్ నగరంలోని రంగశయపేట జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో స్పైక్ టౌన్ వాలీబాల్ క్లబ్– శంభుని పెట్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంటు సీజన్ ఫోర్ ముగింపు ఉత్సవంలో ఏసిపి నాగయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చెడు అలవాట్లకు బానిస కాకుండా నేటి యువత క్రీడల వైపు దారి మరల్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ క్రీడా పోటీలకు దాతలుగా నిలిచిన వారిని అభినందిస్తున్నట్లు ప్రకటించారు. అంతకుముందు ఫిజికల్ డైరెక్టర్ గా క్రీడాభివృద్ధికి కృషి చేసి ఇటీవలనే ఉద్యోగ విరమణ పొందిన మేడిశెట్టి సుధాకర్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం ఈ పోటీల్లో మొదటి బహుమతి సాధించిన పున్నేలు టీంకు ట్రోఫీతో పాటు నగదు బహుమతిగా 10 వేల రూపాయలను అందించారు. రెండవ బహుమతి సాధించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ టీంకు ట్రోఫీతో పాటు 5000 రూపాయల నగదు బహుమతి ప్రధానం చేశారు. నగదు బహుమతులను అందించిన రైల్వే మజ్దూర్ యూనియన్ నేత డి లక్ష్మీనారాయణ, మల్లికార్జున్ లను క్లబ్బు నిర్వాహకులు సన్మానించారు. ఇటీవల నూతనంగా పోలీస్ కానిస్టేబుల్ గా నియమితులైన అమీర్ బాబా ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి ట్రోఫీలను అందించడం అభినందనీయమని ఫిజికల్ డైరెక్టర్లు సుధాకర్, వెంకట్ రెడ్డి, నారాయణ ఉపాధ్యాయులు భాస్కర్, పెరుమాండ్ల సాంబమూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ నిర్వాహకులు అమీర్, రంజిత్, కిషోర్, సందీప్, అఖిల్, కాజా, ఖలీల్, పవన్, నయీమ్, రాహుల్, షాహిర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీకి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కడియం

**మాజీ ఎంపీ మందా జగన్నాథం కుటుంబానికి పరామర్శ**

హనుమకొండ, వాయిస్ టుడే: నాగర్ కర్నూల్ మాజీ లోక్ సభ సభ్యులు మందా జగన్నాథం పార్థివ దేహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తనకు అత్యంత సన్నిహితుడైన మిత్రుడిని కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. నాలుగుసార్లు లోక్‌సభ సభ్యుడిగా, సామాజిక, తెలంగాణ ఉద్యమకారుడిగా జగన్నాథం పోషించిన పాత్ర మరువలేనిదని కడియం పేర్కొన్నారు. వారి మరణం తెలంగాణకు, దళిత సమాజానికి తీరని లోటు అని అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం, హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసారని తెలిపారు. జగన్నాథం పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.




# పతంగుల వలె మన మనసు కూడా స్వేచ్ఛ కలిగి ఉండాలి

**ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ కల్పించాం**

**సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి**

**పతంగుల పండుగలో ఎమ్మెల్యే నాయిని**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, భోగభాగ్యాలు, సంక్రాంతి సంబరాలు, కనుమ కృప కటాక్షాలు అందరికీ ఉండాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం "నాయిని విశాల్ ట్రస్ట్ " ఆధ్వర్యంలో హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన పతంగుల పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాయిని కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ముఖ్య అతిథులుగా హాజరై స్థానిక ప్రజా ప్రతినిధులతో, చిన్నారులతో కలసి సరదాగా పతంగులను ఎగురవేశారు. ఈ పతుంగుల మాదిరిగానే మనిషి తన మనసును స్వేచ్ఛాయుత వాతావరణంలో గడిపేందుకు వీలుగా నడుచుకోవాలని ఎమ్మెల్యే నాయిని కోరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల అమలు జరుగుతున్నదని తెలిపారు. తెలుగు సంప్రదాయాల్లో సంక్రాంతి పండుగ ఎంతో ప్రత్యేకమైనదని సనాతన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజులు ఎంతో ఆనందంగా జరుపుకునే పండుగలో ప్రజలందరికీ భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. పతంగుల పండుగలో చిన్నారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లితండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గుర్తు చేశారు. ప్రతియేటా నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పతంగులను పంపిణీచేసి విచ్చేసినా వీక్షకులకు, పిల్లలు సదుపాయాలు కల్పించారు. ఈ సందర్భంగా స్టేడియం ఆవరణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్ హేమమైన చర్య

**చట్టబద్ధంగా ప్రశ్నిస్తే కేసులు పెడుతారా..?**

**బేషరతుగా కౌశిక్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలి**

**జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి**



హనుమకొండ, వాయిస్ టుడే: నువ్వు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన వ్యక్తివి.. ఏ పార్టీ నుంచి నువ్వు మాట్లాడుతున్నవో చెప్పాలి? అని చట్టబద్దంగా ప్రశ్నించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేయడాన్ని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్రంగా ఖండిస్తూ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేయడం హేమమైన చర్యగా అభివర్ణించారు. నిజాలను నిగ్గు తేల్చే ప్రజా గొంతుకలను సహించలేక ఈ ప్రభుత్వం వారి హక్కులను కాలరాస్తుం దన్నారు. కేవలం ప్రశ్నించినందుకే అక్రమంగా 3సెక్షన్ లు పెట్టారని విమర్శించారు. ఈ కాంగ్రెస్ పరిపాలనలో నిర్బంధాలు, ఆంక్షలు నిత్య కృత్యమయ్యాయని, ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు బీఆర్ఎస్ పార్టీ భయపడేది లేదని స్పష్టం చేశారు. ప్రజా క్షేత్రంలో పాలన వైఫల్యాలను బట్టబయలు చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. పాడి కౌశిక్ రెడ్డి పై బనాయించిన అక్రమ కేసులను స్పీకర్ చొరవ తీసుకోని న్యాయ పరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వెంటనే అక్రమంగా అరెస్టు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## త్వరలోనే తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు

**క్రీడా నైపుణ్యాన్ని గుర్తించి నిష్ణతులతో శిక్షణ**

**రాష్ట్ర యువత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి**

**క్రీడలకు సీఎం రేవంత్ రెడ్డి కృషి**



హనుమకొండ, వాయిస్ టుడే: తెలంగాణ యువత క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని.. ఎషియాన్, కామన్ వెల్త్, ఒలంపిక్స్ లాంటి వేదికలపై మెడల్స్ సాధించాలనే ముందు చూపుతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్ గ్రామంలో స్వాగత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 17వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల ముగింపు కార్యమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సాహించాలనే ఉదేశ్యంతో త్వరలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల క్రీడా నైపుణ్యాన్ని గుర్తించి వారికి హాస్టల్ వసతితో పాటు నిష్ణాతులైన అధ్యాపకులతో శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు. తద్వారా తెలంగాణ యువత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించే విధంగా క్రీడాకారులను తయారు చేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ యువత ఎషియన్, కామన్ వెల్త్, ఒలంపిక్స్ వంటి వేదికలపై మెడల్స్ సాధించి దేశానికి, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. చాగల్ గ్రామానికి గొప్ప చరిత్ర ఉందని, చాగల్ గ్రామం అంటేనే కబడ్డీకి పెట్టిన పేరని కొనియాడారు. ఎంతో శ్రమకు ఓర్చి మూడు రోజుల పాటు ఈ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించిన స్వాగత్ యూత్ అసోసియేషన్ సభ్యులకు, క్రీడా పోటీల నిర్వహణకు సహాయ సహకారాలు అందించిన దాతలకు అభినందనలు తెలిపారు. అలాగే వివిధ జిల్లాల నుండి పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యంతో విజేతలకు మొదటి బహుమతి కడియం ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు, నాయకులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# కౌశిక్ రెడ్డి ప్రవర్తన సిగ్గుచేటు

**కెసిఆర్ కేటీఆర్ వి శిఖండి రాజకీయాలు**

**ప్రజల్లో ప్రభుత్వానికి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఈ అక్కసు**

**పార్టీ ఫిరాయింపులపై చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి**

**పాడి కౌశిక్ రెడ్డి పై స్పీకర్కు డీజీపీకి కరీంనగర్ సిపికి ఫిర్యాదు చేస్తాం**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



కరీంనగర్, జనవరి 13 (వాయిస్ టుడే): హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తనపై కాంగ్రెస్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తీవ్ర విమర్శలు చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా రివ్యూ సమావేశంలో కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన వ్యవహార శైలి సిగ్గుచేటు అన్నారు. జగిత్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పట్ల కౌశిక్ రెడ్డి దురుసుగా ప్రవర్తించడం దుర్మార్గం అన్నారు. కెసిఆర్, కేటీఆర్ ఇలాంటి సైకోలను ప్రోత్సహిస్తూ శిఖండి రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి బీఆర్ఎస్ నాయకులు తట్టుకోలేక ఎత్తుగడలు పన్నుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ కుట్రలతో ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందకుండా అడ్డుపడుతున్నారని, ప్రతిపక్ష హోదా లేకుండా చేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కించపరిచారని మండిపడ్డారు. కౌశిక్ రెడ్డి రివ్యూ సమావేశంలో కాంగ్రెస్ నాయకులపై చేసిన గొడవ తీరును ఖండిస్తూ, ఇలాంటి ప్రవర్తన వల్ల హుజురాబాద్ ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు బాధపడుతారని అన్నారు. ఇలాంటి వ్యవహారాలకు పాల్పడితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఇలాంటి సైకోలను అదుపులో పెట్టకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తోటి ఎమ్మెల్యే ఇప్పటికైనా పాడి కౌశిక్ రెడ్డి ముక్కు నెలకు రాసి క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. మీరు ఇటుకలతో కొడితే మేము రాళ్లతో కొడతాం. మా నిబద్ధతను, సౌమ్యతను అలుసుగా తీసుకుంటే ఊరుకునేది లేదన్నారు.

రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాల అమలుతో ప్రజల్లో రైతుల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వాగ్దానాలపై నిబద్ధత చూపుతూ సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. పాడి కౌశిక్ రెడ్డి పార్టీ ఫిరాయింపులపై చరిత్ర తెలుసుకోని మాట్లాడాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్, టిడిపి తదితర పార్టీల ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకుని ప్రతిపక్ష హోదా లేకుండా చేసిందని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్‌లో ఇతర పార్టీలు స్వచ్ఛందంగా చేరితే తట్టుకోలేక అక్కసు వ్యక్తం చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. పాడి కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరుపై స్పీకర్‌కు, డీజీపీకి , కరీంనగర్ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు బీఆర్ఎస్ అరాచకాలకు ఎదురొడ్డి నిలబడతామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఆకారపు భాస్కర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఆసరా సీఎం రిలీఫ్ ఫండ్

### భూక్య తిరుపతి నాయక్



కరీంనగర్ రూరల్, జనవరి 13 (వాయిస్ టుడే): మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకున్న నిరుపేదలందరికీ సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించడం కోసం మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహకారంతో చింతకుంటలో 5 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను మాజీ మంత్రి,ఎంఎల్ఏ గంగుల కమలాకర్ ఆదేశాలు మేరకు కొత్తపెల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతి నాయక్ జిట్టవేణి లాస్య నరేష్ ఇంటికి వెళ్లి చెక్కులు పంపిణీ అందించారు. ఈ సందర్భంగా భూక్య తిరుపతి నాయక్ మాట్లాడుతూ పేద ప్రజలు అనారోగ్యానికి గురై వైద్యం కోసం అనేక కష్టాలు పడి అప్పులు చేసి తమ ప్రాణాలను కాపాడుకోవడం కోసం ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి వైద్యం చేయించుకుంటే ఆర్థిక భారం ఏర్పడి అనేక ఇబ్బందులు అవుతున్న సందర్భంగా ప్రభుత్వమే వైద్యానికి అయిన ఖర్చులకు గాను కొంత సహాయాన్ని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగానే చింతకుంట గ్రామానికి మంజూరు కావడం జరిగిందని దీనికి సహకరించిన మాజీ మంత్రి, ఎంఎల్ఏ గంగుల కమలాకర్, ముఖ్యమంత్రికి చింతకుంట గ్రామ ప్రజల వైపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కొత్తపల్లి మండల యూత్ అధ్యక్షులు గుర్రాల జయప్రకాశ్ రెడ్డి, చిన్న రాజు సన్నీ పాల్గొన్నారు



## వాయిస్ టుడే దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

కరీంనగర్ జనవరి 13(వాయిస్ టుడే)కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామంలో వాయిస్ టుడే దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువరు మాట్లాడుతూ.. వాయిస్ టుడే దినపత్రిక అంచెలంచెలుగా విస్తరించాలని, ప్రజల పక్షాన నిలబడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాయిస్ టుడే కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రాచమల్ల సుగుణాకర్ పటేల్, ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పు తిరుపతి పటేల్, మార్కెటింగ్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్ పటేల్, పో రెడ్డి నరేందర్ రెడ్డి పటేల్, కోడూరు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీనివాస్ పటేల్, పుల్లెల రాజు పటేల్, ఉప్పు మల్లయ్య పటేల్,ఈగ నాగరాజు, కోడూరు పరుశురాం గౌడ్, జక్కుల సుమ పటేల్, లక్ష్మి ఫౌండేషన్, మాసగోని శ్రీనివాస్ గౌడ్, పేరుక శ్రీకాంత్ పటేల్, రాచమల్ల సంజీవ్ పటేల్, బత్తిని గణేష్ ,గౌడ్ పాల్గొన్నారు.

## భోగి రోజున భక్తుల రద్దీతో కిటకిటలాడిన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం



భీమదేవరపల్లి,జనవరి13, (వాయిస్ టుడే): తెలుగువారు పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటి రోజును మనం భోగి పండుగగా జరుపుకుంటాం. దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్ది కొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరం అవడం వలన భూమిపై బాగా చలి పెరుగుతుంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకునేవారు, ఉత్తరాయణం ముందు రోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు, దక్షిణాయనంలో ప్రజలు తాము పడిన కష్టాలను, బాధలను అగ్ని దేవుడికి ఆహుతి చేస్తూ రాబోయే ఉత్తరాయణంలో సుఖసంతోషాలను ఇమ్మని కోరుతూ వేసే మంటలు "భోగి మంటలు "అంటారని మన అందరికి తెలిసింది. ఈ భోగి పర్వదినం రోజున శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో భక్తుల అంబరాన్ని అంటే భోగి సంబరాలు జరుపుకున్నారు. ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం లో సోమవారం రోజున భక్తులు శ్రీ వీరభద్రుడి సమేత భద్రకాళి అమ్మవార్లకు భక్తులు గుమ్మడికాయలు, కోర మీసాలతో నైవేద్యంతో సమర్పించి భక్తిశ్రద్ధలతో స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు వీరన్న సన్నిధిలో మాట్లాడుతూ.. ఈ సంవత్సరంలో భోగి పండుగ సోమవారం రోజు రావడం విశేషమని పుష్య మాస పౌర్ణమి ఆరుద్ర నక్షత్రం సోమవారం రోజున కలిసి రావడం అరదుగా జరిగే విశేషమని ఈ పర్వదినం రోజున శ్రీ వీరభద్ర స్వామిని దర్శిస్తే కైలాసంలోని ఈశ్వరుని కృప ఉంటుందని సూర్యుడు దక్షిణ యానంలో చలి నుండి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలను అగ్నిదేవుడు ఉత్తరాయణంలో ప్రవేశించాలని ప్రజలు సుఖసంతోషాలతో ఈ భోగి సందర్భంగా దేవుని ప్రార్థిస్తామని భక్తులు తెలిపారు.

## బిజేపీ రాష్ట్ర సభ్యులు సురభి నవీన్ కుమార్‌నీ శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి 25వ రజతోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన కమిటీ సభ్యులు

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 13: జగిత్యాల్ జిల్లా మెటుపల్లి మండలం వెల్లుల్ల గ్రామంలోనీ 15-01-2025 నుండి 19-01-2025 వరకు జరుగనున్న శ్రీ దశావతార ప్రహ్లాద సహిత శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి 25వ రజతోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ని గ్రామాభివృద్ధి కమిటీ ఆహ్వానించడం జరిగింది. వారితో పాటు ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోరుపాక రమేష్,రవీందర్,బీజేపీ, బీజేవైఎం,నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.






## ఉచిత తాగు నీటిని ఏర్పాటు చేసిన జై ఎస్ ఆర్

భీమదేవరపల్లి, జనవరి 13 (వాయిస్ టుడే ): ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి లక్షల మంది భక్తులు హాజరవుతారు. ఈ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఆలయ ఆవరణలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత త్రాగునీటి కేంద్రాలను కొత్తకొండ ఆలయ చైర్మన్ శేఖర్ గుప్తా ఆలయ ఈవో కిషన్ కలిసి ప్రారంభించడం జరిగింది. కొత్తకొండ శ్రీవీరభద్ర స్వామి దర్శించుకున్న భక్తులకు సౌకర్యార్థం ఉచిత త్రాగునీరు అందించాలని ఉద్దేశంతో ఉచిత త్రాగునీటిని అందిస్తున్నట్లు సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిట్టంపల్లి ఐలయ్య, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, శ్రీ రామోజీ సమ్మయ్య, మాడుగుల గోపి తదితరులున్నారు.



## ఐనవోలు జాతరను స్వయంగా పర్యవేక్షించిన ఎమ్మెల్యే

**శివసత్తుల పునాకలతో దైవేద్యమానంగా ఆలయ ప్రాంతం**

**భక్తులకు ఇబ్బందులు తలెత్తుకుంట పనులు పూర్తి చేయించిన ఎమ్మెల్యే**

హనుమకొండ, వాయిస్ టుడే: ఉమ్మడి వరంగల్ జిల్లా లోనే పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి ని భోగి పర్వదినం సందర్భంగా సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు మరియు టెస్కాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు లు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే, చైర్మన్ లను వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ ఐనవోలు మల్లికార్జున స్వామి వారిని దర్శనం చేసుకుని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని సిఎం రేవంత్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ల సహకారంతో బ్రహ్మోత్సవాలకు అన్ని రకాల వసతులు కల్పిస్తూ ఉత్సవాల సాఫీగా సాగేలా ముందుకు వెళ్తున్నామన్నారు. స్వామి దర్శించుకొని అనంతరం జాతర వచ్చే భక్తులతో మాట్లాడుతూ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా జాతరలో అన్ని సౌకర్యాలు కలుగుతున్నాయి అని భక్తులను అడిగి తెలుసుకోగా భక్తులు సంతోషంగా ఏర్పాట్లు బాగున్నాయని ఎమ్మెల్యేకు బదులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలి

**ఐద్వా జిల్లా కార్యదర్శి నాగమణి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరేష్ పటేల్**

కరీంనగర్, జనవరి 13 (వాయిస్ టుడే): అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన మహిళా చట్టాలను పగడ్బందీగా అమలుచేసి మహిళలపై దాడులను ఆపాలని ఐద్వ జిల్లా కార్యదర్శి నాగమణి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేష్ పటేల్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్

చేశారు. కరీంనగర్ నగరం కోతిరాంపూర్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా డివైఎఫ్ఐ ఐద్వా కమిటీల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన నిర్భయ దిశ చట్టాలను పకడ్బందీగా చూడాలని గంటల నిమిషానికి 12 మంది మహిళలు మీద దాడులు దౌర్జన్యాలు వేధింపులు జరుగుతున్న అనేకమంది గృహహింసకు లోనవుతున్న బయటకి రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు,ప్రభుత్వాలు ప్రభుత్వ పథకాలు మారుతున్న మహిళలపై జరుగుతున్న హింస దాడులు అడగడం లేదని వారు అన్నారు, పేరుకే ప్రభుత్వాలు చట్టాలు చేస్తున్నాయి తప్ప వాటి అమలు విషయంలో చిన్నచూపుతో ఉన్నారని వారు అన్నారు,పాలక ప్రభుత్వాలు మహిళ చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పోటీలో గెలిచిన వారికి మొదటి మొదటి బహుమతిగా ఏం అశ్విత, రెండవ బహుమతి సిహెచ్ నిర్మల మూడవ బహుమతి.సంధ్య గార్లకు, వారు అందజేశారు ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు బి రాజమణి ఏం పద్మ అన్నపూర్ణ డివైఎఫ్ఐ నాయకులు రఘుపతి సురేష్ పాల్గొన్నారు.



## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### తిమ్మాపూర్ సిఐ కర్ర స్వామి

కరీంనగర్ జనవరి 13(వాయిస్ టుడే)గ్రామాల్లోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సన్మార్గం లో నడవాలని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ర స్వామి సూచించారు. రామక్రిష్ణకాలనీ కి చెందిన నలుగురు యువకులు భూతం శ్రీకాంత్, భూతం రాకేష్, కిన్నెర శ్రీనివాస్, కళ్లెం అజయ్ లు ఆదివారం సంక్రాంతి సీజన్-10 పేరిట రామక్రిష్ణకాలనీ లో వాలీ బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన స్వామి మాట్లాడుతూ గ్రామాల్లోని యువత గంజాయి, మద్యం తో పాటుగా సోషల్ మీడియా కు అలవాటై విలువైన సమయాన్ని, జీవితాలను కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఇటువంటి వ్యసనాలకు అలవాటై కేసులపాలైతే ఉద్యోగాలకు దూరమవుతారని అన్నారు.క్రీడలను ప్రోత్సహించే వివిధ పార్టీలకు చెందిన నాయకులకు అభినందనలు తెలిపారు. చెడు మార్గం లో వెళ్లే వాటికి కాకుండా మంచి మార్గం లో వెళ్లే వారికి ఆర్థికంగా సహకరించాలని పేర్కొన్నారు. ఇటీవల సెంట్రల్ పోలీస్ ఉద్యోగం సాధించిన ఊబిది రాజ్ కుమార్ అనే యువకున్ని సిఐ స్వామి, ఎస్ఐ తాంద్ర వివేక్ ప్రత్యేకంగా అభినందించారు. 8 జట్లు పోటీల్లో పాల్గొంటున్నట్లు మ్యాచ్ రిఫరీ వ్యవహరిస్తున్న కిన్నెర వెంకటేష్ పేర్కొన్నారు.ప్రథమ, ద్వితీయ, క్రీడాకారులకు టీ షర్ట్ లు ఇతర బహుమతులతో పాటుగా వివిధ రకాల ఆర్థిక సహకారం అందించిన వారికి,ప్రోత్సాహకులకు టోర్నమెంట్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలుపుతూ, అతిథులుగా హాజరైన సిఐ, ఎస్ఐ లకు శాలువాలతో సన్మానం చేసారు.